
# 10th CLASS

# Teaching Notes



- ❖ భౌగోళికంగా భారతదేశం ఉన్న స్థితి శీతోష్ణస్థితులలో ఎన్నో వైవిధ్యతలకు కారణమవుతుంది.
- ❖ పొడవైన భారతదేశ తీరప్రాంతం, హిందూ మహాసముద్రంలోని భారతదేశ స్థానం వల్ల చేపలు పట్టడానికే కాకుండా అనేక వ్యాపార మార్గాలకు కూడా దోహదం చేసింది.
- ❖ → భారతదేశానికి 82°30′ తూర్పు రేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశంగా పరిగణిస్తారు. ఇది 'అలహాబాదు' గుండా పోతుంది.
- ❖ → భారతదేశ ప్రామాణిక కాలమానానికి (IST– Indian Standard Time) తూర్పు రేఖాంశాన్ని [82°30′) ఆధారంగా తీసుకుంటారు. గ్రీన్విచ్ ప్రామాణిక కాలానికి (GMT — Greenwich Mean Time] ఇది 5% గంటలు ముందు ఉంది.
- ❖ → గోండ్వానా భూమిలో భాగంగా భూగర్భ నిర్మాణాలు, శిలాశైథిల్యం, క్రమక్షయం, నిక్షేపణం వంటి ప్రక్రియల వల్ల భారతదేశ భూభాగం, నేలలు ఏర్పడ్డాయి.
- ❖ → ప్రపంచ భూభాగమంతా రెండు ప్రధాన భూఖండాల నుంచి ఏర్పడ్డాయి. ఇవి అంగారా భూమి (లారేసియా), గోండ్వానా భూమి.
- ❖ → భారతదేశ ద్వీపకల్పం గోండ్వానా భూభాగంలోనిది.
- ❖ → 20 కోట్ల సం.. క్రితం గోండ్వానా భూభాగం ముక్కలుగా విడిపోయి, భారతదేశ ద్వీపకల్ప ఫలకం ఈశాన్య దిశగా పయనించి 'చాలా పెద్దదయిన యూరేసియా ఫలకం (అంగారా భాగం) తో ఢీకొనటంతో తీవ్ర ఒత్తిడి వల్ల లక్షల సం||రాల క్రమంలో ముడతపడే ప్రక్రియ కారణంగా, ఇప్పటి హిమాలయ పర్వతాలు ఏర్పడ్డాయి.

ద్వీపకల్ప పీఠభూమిలో ఉత్తర అంచులు పగిలిపోవటం వల్ల ఒక పెద్ద లోయ ఏర్పడింది. కాలక్రమంలో ఈ లోయ హిమాలయ నదులు, ద్వీపకల్ప నదులు తెచ్చిన ఒండ్రు మేటవేయటంతో ఉత్తర మైదానాలు ఏర్పడ్డాయి.

→ భారతదేశ భూభాగాన్ని ఆరు (6) భౌగోళిక స్వరూపాలుగా వర్గీకరించవచ్చు. అవి :

1. హిమాలయాలు
2. గంగా-సింధూ నది మైదానం
3. ద్వీపకల్ప పీఠభూమి
4. తీరప్రాంత మైదానాలు
5. ఎడారి ప్రాంతం
6. దీవులు.

→ హిమాలయ పర్వతాలు ఒక చాపం వలె పడమర నుంచి తూర్పునకు 2400 కి.మీ. పొడవున విస్తరించి ఉన్నాయి.

→ హిమాలయాలు పశ్చిమ ప్రాంతంలో 500 కి.మీ. వెడల్పు ఉండగా, మధ్య తూర్పు ప్రాంతాలలో 200 కి.మీ. వెడల్పుతో ఉంటాయి.

హిమాలయాల్లో సమాంతరంగా ఉండే మూడు పర్వత శ్రేణులు ఉన్నాయి. అవి హిమాద్రి, నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణి.

→ అన్నిటికంటే ఉత్తరాన ఉన్న పర్వతశ్రేణిని "ఉన్నత హిమాలయాలు" లేదా "హిమాద్రి" అంటారు.

→ హిమాద్రి శ్రేణి సగటు ఎత్తు 6100 మీటర్లు ఉంటుంది.

→ హిమాద్రి శ్రేణి మంచుతో కప్పి ఉంటుంది. ఇక్కడ హిమానీనదాలు కూడా ఉన్నాయి.

→ హిమాద్రికి దక్షిణాన ఉన్న పర్వతశ్రేణిని 'నిమ్న హిమాలయాలు' అంటారు. ఇక్కడ బాగా ఒత్తిడికి గురైన రాళ్లు ఉంటాయి. ఈ పర్వతాల ఎత్తు 3700-4500 .మీ!! మధ్య ఉంటుంది.

→ పిర్‌పంజాల్, మహాభారత పర్వతశ్రేణులు ఈ నీమ్న హిమాలయ శ్రేణిలో ముఖ్యమైనవి.

→ నిమ్న హిమాలయ శ్రేణిలో ప్రఖ్యాతిగాంచిన కాశ్మీర్, కులు, కంగ్ర (హిమాచల్ ప్రదేశ్) లోయలు ఉన్నాయి. సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, రాణిఖేత్ వంటి వేసవి విడిది ప్రాంతాలకు, సతతహరిత అరణ్యాలకు ఈ శ్రేణి ప్రఖ్యాతిగాంచింది. మేఘాలయలో మాజోక్ డింపెప్ లోయ కలదు.

హిమాలయాల్లో అన్నిటికంటే దక్షిణాన ఉన్న శ్రేణిని శివాలిక్ శ్రేణి అంటారు. ఇది 10-50 కిలోమీటర్లు వెడల్పు, 900-1100 మీటర్లు ఎత్తు కలిగి ఉంటుంది.

→ శివాలిక్ శ్రేణిని జమ్ము ప్రాంతంలో జమ్ము కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్ లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ రకరకాల పేర్లతో పిలుస్తారు.

నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా "డూన్" అంటారు. వీటిలో డెహ్రాడూన్, కోట్లిడూన్, పాట్లీడూన్ మొ||నవి ప్రసిద్ధిగాంచిన డూన్లు. హిమాలయాలకు తూర్పు వైపున సరిహద్దుగా బ్రహ్మపుత్రలోయ ఉంది.

→ 'దిహాంగ్' (బ్రహ్మపుత్ర నది) లోయ అరుణాచల్ ప్రదేశ్ లో ఉంది.

→ భారతదేశానికి ఇక్కడ (ఈశాన్య రాష్ట్రాలలో) తూర్పు సరిహద్దుగా కూడా హిమాలయాలు ఉన్నాయి. ఈ పర్వతాలను “పూర్వాంచల్” అంటారు.

→ ఇవి (పూర్వాంచల్) అవక్షేప శిలలతోను, ఇసుకతోను ఏర్పడినవి. ప్రాంతీయంగా పూర్వాంచల్ పర్వతాలను పాట్ కాయ్ కొండలు, నాగా కొండలు, మణిపురి కొండలు, ఖాసి కొండలు, జో కొండలు అంటారు.

→ హిమాలయాల వల్ల శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది.

→ తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లటిగాలులను హిమాలయాలు అడ్డుకుంటాయి.

→ వేసవిలో వర్షాలకు, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ప్రాంతంలో ఋతుపవన తరహా శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం.

→ మూడు హిమాలయ నదులైన గంగా, సింధు, బ్రహ్మపుత్రలు వాటి ఉపనదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది.

→ భారతదేశంలోని గంగా-సింధూనదీ మైదానాన్ని ప్రధానంగా మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి

1. పశ్చిమభాగం
2. మధ్యభాగం
3. తూర్పుభాగం

→ పశ్చిమభాగం సింధూనది, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ లతో ఏర్పడింది.

→ సింధూనది పరీవాహక ప్రాంతం అధికభాగం పాకిస్తాన్లో ఉంది. కొంతభాగం మాత్రమే భారతదేశంలో పంజాబ్, హర్యానా మైదానాలలో ఉంది. ఈ ప్రాంతంలో సారవంతమైన అంతర్వేదులు (Doab) అత్యధికంగా ఉన్నాయి.

→ రెండు నదుల మధ్య ప్రాంతాన్ని “అంతర్వేది” అంటారు.

→ మధ్యభాగం గంగా మైదానంగా ప్రఖ్యాతి పొందింది. ఈ భాగం ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్‌లలోను, కొంత హర్యానా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోను ఉంది.

→ ఇక్కడ గంగా, యమునా నదులు వాటి ఉపనదులైన సోన్, కోసి వంటివి ప్రవహిస్తాయి.

తూర్పుభాగం ప్రధానంగా అసోంలోని బ్రహ్మపుత్ర లోయలో ఉంది. ఇది ప్రధానంగా బ్రహ్మపుత్ర నది వల్ల ఏర్పడింది.

→ హిమాలయ నదులు కిందకి ప్రవహించే క్రమంలో రాళ్లు, గులక రాళ్లు వంటి వాటిని శివాలిక్ పర్వతాల పాద భాగంలో 8-16 కి.మీ. సన్నటి మేఖలగా నిక్షేపణ చేస్తాయి. ఈ భూస్వరూపాన్ని “భాబర్” అంటారు.

→ భాబర్ సచ్ఛిద్రంగా (Porus) ఉండి చిన్న నదులు, వాగులు దీని కింది నుండి ప్రవహించి కింది ప్రాంతంలో మళ్లీ బయటకు ప్రవహిస్తాయి. దీనివల్ల చిత్తడి నేలలు ఏర్పడతాయి. వీటినే “టెరాయి” ప్రాంతం అంటారు.

→ భారతదేశ విభజన సమయంలో వలస వచ్చిన వాళ్ల కోసం “తరాయి” ప్రాంతంలోని చాలా వరకు అడవులను తొలగించి వ్యవసాయ భూములుగా మార్చారు.

→ భారతదేశ పీఠభూమికి మూడువైపులా సముద్రాలు ఉన్నాయి. కాబట్టి దానిని “ద్వీపకల్ప పీఠభూమి” అని కూడా అంటారు.

→ ఇక్కడ ప్రధానంగా పురాతన స్ఫటికాకార, కఠినమైన అగ్నిశిలలు, రూపాంతర శిలలు ఉంటాయి.

→ ద్వీపకల్ప పీఠభూమి తూర్పు వైపునకు కొద్దిగా వాలు కలిగి ఉంది.

దీనికి పడమర అంచుగా పడమటి కనుమలు, తూర్పు అంచుగా తూర్పు కనుమలు, దక్షిణ అంచుగా కన్యాకుమారి ఉంది.

→ ద్వీపకల్ప పీఠభూమిని ప్రధానంగా రెండుగా విభజిస్తారు. అవి మధ్య ఉన్నత భూములు (మాల్వా పీఠభూమి), దక్కన్ పీఠభూమి.

→ గంగా మైదానానికి దక్షిణాన, నర్మదానదికి ఉత్తరాన ఉన్న ఉన్నత భూములు పశ్చిమం వైపున మాల్వా పీఠభూమి, తూర్పు వైపున చోటానాగపూర్ పీఠభూమి ముఖ్యమైనవి.

→ చోటానాగపూర్ పీఠభూమిలో ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయి.

→ నర్మదానది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని “దక్కన్ పీఠభూమి” అంటారు.

→ సాత్పురా పర్వతాలు దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి.

→ మహదేవ్, కైమూర్, మైకాల్ శ్రేణిలో కొంత భాగం తూర్పు అంచుగా ఉన్నాయి. పశ్చిమ కనుమలు పశ్చిమ సరిహద్దుగా, తూర్పు కనుమలు తూర్పు సరిహద్దుగా, నీలగిరి పర్వతాలు దక్షిణ సరిహద్దుగా ఉన్నాయి.

→ తూర్పు కనుమల కంటే పడమటి కనుమల ఎత్తు ఎక్కువ. ఈ కారణంగా దక్కన్ పీఠభూమి పడమటి నుంచి తూర్పునకు వాలి ఉంది.

→ పడమటి కనుమలు అవిచ్ఛిన్న శ్రేణులుగా ఉన్నాయి. ఇవి 1600 కి.మీ. పొడవున ఉన్నాయి.

→ గూడలూరు వద్ద నీలగిరి పర్వతాలు పడమటి కనుమలను కలుస్తాయి. ఇవి 2000 మీ|| ఎత్తు వరకు ఉన్నాయి.

→ ప్రఖ్యాతిగాంచిన వేసవి విడిది అయిన “ఉదకమండలం” నీలగిరి పర్వతాలలో ఉంది. దీనినే “ఊటీ” అంటారు.

→ నీలగిరి పర్వతాలలో ఎత్తైన శిఖరం దొడబెట్ట (2637 మీ11).

→ అనైముడి, పళని (తమిళనాడు), కార్డమం (కేరళ) కొండలు పడమటి కనుమలలోనివే.

→ దక్షిణ భారతదేశంలో అన్నామలై కొండలలోని “అనైముడి” (2695 మీ||) ఎత్తైన శిఖరం.

→ ఉత్తరాన మహానది లోయ నుంచి దక్షిణాన నీలగిరి పర్వతాల వరకు తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి.

→ పశ్చిమకనుమల్లో పుట్టిన గోదావరి, కృష్ణ వంటి నదులు పీఠభూమి గుండా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తాయి.

→ తూర్పు కనుమల సగటు ఎత్తు 900 మీటర్లను మించదు.

→ తూర్పు కనుమల్లో ఎత్తైన పర్వతం ‘అరోమ కోండ’ చింతపల్లి (ఆంధ్రప్రదేశ్) దగ్గర ఉంది. దాని ఎత్తు 1680 మీ.

నల్లమల, వెలికొండ, పాలకొండ, శేషాచలం వంటివి తూర్పు కనుమల్లోని భాగాలు.

→ అగ్నిపర్వత ప్రక్రియ వల్ల ఏర్పడిన నల్లరేగడి నేలలు ద్వీపకల్ప పీఠభూమిలో చెప్పుకోదగిన అంశం.

→ ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయ ప్రాంతంలో “థార్” ఎడారి ఉంది.

→ ఇక్కడ వర్షపాతం చాలా తక్కువ, సంవత్సర వర్షపాతం 100-150 మి.మీ. మధ్య ఉంటుంది.

→ రాజస్థాన్లోని అధికభాగంలో ‘థార్’ ఎడారి విస్తరించి ఉంది.

→ ఈ ప్రాంతంలో ఉన్న ఒకే ఒక్క నది 'లూని'. కాలువలలోని నీరు సముద్రాన్ని చేరకుండా సరస్సుల లోనికే (అంత స్థలీయ ప్రవాహం) ప్రవహిస్తాయి.

→ దేశంలో అత్యంత పొడవైన ఇందిరాగాంధీ కాలువ (650 కి.మీ.) థార్ ఎడారికి నీళ్లు అందిస్తోంది.

→ పడమటి తీరమైదానం రాణ్ ఆఫ్ కచ్ వద్ద మొదలయ్యి కన్యాకుమారి వరకు ఉంటుంది.

→ తూర్పు తీరమైదానం కంటే పడమటి తీరమైదానం వెడల్పు తక్కువ.

→ పడమటి తీరమైదానం మూడు భాగాలుగా విభజించవచ్చు.
1) కొంకణ్ తీరప్రాంతం – ఇది ఉత్తరభాగం – మహారాష్ట్ర, గోవాలలో విస్తరించి ఉంది.
2) కెనరా తీరప్రాంతం – ఇది మధ్య భాగం – కర్ణాటకలోని తీరం దీని కిందకు వస్తుంది.
3) మలబార్ తీరప్రాంతం – ఇది దక్షిణభాగం – ప్రధానంగా కేరళ రాష్ట్రంలో ఉంది.

→ బంగాళాఖాత (తూర్పు) తీరప్రాంత మైదానాలు వెడల్పుగా ఉండి అధిక ఉపరితలం కలిగి ఉంటాయి. ఇది ఒడిశాలోని మహానది నుంచి మొదలయ్యి తమిళనాడులోని కావేరి డెల్టా వరకు విస్తరించి ఉంది.

→ మహానది, గోదావరి, కృష్ణా, కావేరి నదులతో ఏర్పడిన ఈ మైదానప్రాంతాలు చాలా సారవంతమైనవి.

→ ఈ తూర్పు తీరప్రాంత మైదానాలను స్థానికంగా వివిధ పేర్లతో పిలుస్తారు. అవి :

1. ఉత్కళ్ తీరం – ఒడిశా
2. సర్కార్ తీరం – ఆంధ్రప్రదేశ్
3. కోరమండల్ తీరం – తమిళనాడు.

→ ఒడిశాలోని చిల్కా సరస్సు, ఆంధ్రప్రదేశ్ లోని కొల్లేరు, పులికాట్ చెరువులు తీరప్రాంత మైదానంలో ముఖ్యమైన భౌగోళిక అంశాలు.

→ భారతదేశంలో రెండు ద్వీప సమూహాలున్నాయి. బంగాళాఖాతంలోని అండమాన్, నికోబార్ దీవులు, అరేబియా సముద్రంలోని లక్షద్వీప దీవులు.

→ మయన్మార్ కొండలు 'అర్కన్ యోమా' నుంచి మొదలుకొని సముద్రంలో మునిగిన పర్వతాలలో సముద్రం నుంచి పైకి వచ్చిన శిఖర ప్రాంతంలో అండమాన్, నికోబార్ దీవులు.

ఈ దీవులలోని నార్కోండాం, బారెన్ దీవులు అగ్నిపర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

→ భారతదేశ దక్షిణాది అంచు నికోబార్ దీవిలోని ఇందిరా పాయింట్ దగ్గర ఉంది. 2004లో సంభవించిన సునామీలో ఇది ముంపునకు గురి అయ్యింది.

→ లక్షద్వీప దీవులు ప్రవాళ భిత్తికల (కోరల్) నుండి ఏర్పడ్డాయి. వీటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 32 చ.కి.మీ.

→ భారతదేశం ఉత్తర, దక్షిణాలుగా సుమారు 3214 కి.మీ పొడవున, తూర్పు, పడమరలుగా 2933 కి.మీ. వెడల్పున వ్యాపించి ఉంది.

→ జీవనది: నిరంతరము ప్రవహించు నది. హిమాలయ నదులు జీవనదులు. ఇవి సంవత్సరమంతా (వేసవిలో మంచు కరిగి నీరు నదుల్లోకి రావడంతో) ప్రవహిస్తూనే ఉంటాయి.

→ ద్వీపకల్పం: మూడువైపులా నీరు కలిగి ఉన్న త్రిభుజాకార భూభాగాన్ని “ద్వీపకల్పం” అంటారు.
ఉదా : భారత (దక్కన్) ద్వీపకల్పం

→ కోరల్: కొన్ని రకాల సముద్రజీవుల స్రావములతో ఏర్పడిన రంగురాయి. ఇవి తక్కువ లోతు, బురదలేని వెచ్చని నీటిలో ఏర్పడతాయి.
ఉదా : పగడములు

→ డూన్: నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా “డూన్” అంటారు.
ఉదా : డెహ్రాడూన్, కోట్లీడూన్, పాట్లీడూన్ మొ||నవి.

→ అంగారా భూమి: టెథిస్ సముద్రం (హిమాలయాలున్న ప్రాంతంలో ఒకప్పుడున్న సముద్రం) కు ఉత్తరంగా ఉన్న భూభాగాన్ని “అంగారా భూమి” అంటారు.

→ గోండ్వానా భూమి: టెథిస్ సముద్రానికి దక్షిణంగా ఉన్న భూభాగాన్ని “గోండ్వానా భూమి” అంటారు. (ప్రస్తుత దక్షిణ అమెరికా, ఆఫ్రికా, మడగాస్కర్, భారతదేశం, మలేషియా, తూర్పు ఇండీస్, ఆస్ట్రేలియా, అంటార్కిటికా)

→ శివాలిక్: హిమాలయాల్లో అన్నిటికంటే దక్షిణాన ఉన్న శ్రేణిని “శివాలిక్ శ్రేణి” అంటారు. వీటినే “బాహ్య హిమాలయాలు” అని కూడా అంటారు.

→ పూర్వాంచల్: భారతదేశానికి తూర్పు సరిహద్దుగా (ఈశాన్య రాష్ట్రాలలో) విస్తరించి ఉన్న హిమాలయ పర్వతాల (కొండలు) ను “పూర్వాంచల్” అని అంటారు.

→ లారేసియా: ప్రస్తుత ఉత్తర అమెరికా, గ్రీన్‌ల్యాండ్, భారత ఉపఖండానికి ఉత్తరంగా ఉన్న యురేసియా మొత్తాన్ని “లారేసియా” అంటారు. ఇదే అంగారా భూమి.

→ అంతర్వేది: (దో అబ్) రెండు నదుల మధ్య ప్రాంతాన్ని “అంతర్వేది” అంటారు. పంజాబ్, హర్యానా (మైదానాల) ప్రాంతంలో ఇవి అత్యధికంగా ఉన్నాయి.

భాబర్: హిమాలయ నదులు కిందకి ప్రవహించే క్రమంలో రాళ్లు, గులకరాళ్లు వంటి వాటిని శివాలిక్ పర్వతాల పాద భాగంలో 8-16 కి.మీటర్ల సన్నటి మేఖలగా నిక్షేపణ చేస్తాయి. ఈ భూస్వరూపాన్ని “భాబర్” అంటారు.

→ టెరాయి: భాబర్ మండలం క్రిందుగా చిన్న నదులు, వాగులు ప్రవహిస్తూ అవి తిరిగి భాబర్ నుంచి ఉపరితలానికి వెల్లువై ప్రవహించటం వలన చిత్తడి నేలలు ఏర్పడతాయి. ఈ చిత్తడి ప్రాంతాన్నే “టెరాయి” అంటారు.

## Chapter 2 – అభివృద్ధి భావనలు

అభివృద్ధి, ప్రగతికి సంబంధించిన భావనలు మనతో అనాదిగా ఉన్నాయి.

→ ప్రతి ఒక్కరి కోరికలు వేరువేరుగా ఉంటాయి.

→ ఉదాహరణకు మరింత విద్యుత్తు కోసం పారిశ్రామికవేత్తలు మరిన్ని ఆనకట్టలు కోరుకోవచ్చు. గిరిజనులు పెద్ద ఆనకట్టలను నిరసించి తమ భూములకు సాగునీటిని అందించేలా చిన్న చెక్ డ్యాములు లేదా కుంటలను కోరుకోవచ్చు.

→ మానవాభివృద్ధి చరిత్ర పరిణామక్రమ కాలసూచి (Time line) ని పరిశీలిస్తే వేట సేకరణ 2,00,000 సంవత్సరాలని, వ్యవసాయం ప్రారంభించి 12,000 సంవత్సరాలని, పారిశ్రామికీకరణ మొదలై 400 సంవత్సరాలని అర్థమవుతుంది.

→ అభివృద్ధి అంటే విభిన్న అభిప్రాయాలున్నప్పుడు అభివృద్ధి యొక్క విధానాలలో వ్యత్యాసాలుండడం సహజమే.

→ తమిళనాడు రాష్ట్రం, తిరుణవెల్లి జిల్లాలోని కుడంకుళం అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ఉద్యమం అలాంటిదే.

→ కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం ప్రధాన ఉద్దేశము నిరంతరం పెరుగుతున్న దేశ విద్యుచ్ఛక్తి అవసరాలు తీర్చడం.

→ వేరువేరు వ్యక్తులకు వేరువేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు, ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు.

ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్ దేశంలోని అబిద్ జాన్ అనే పట్టణంలో ఒక ఓడ 500 టన్నుల విషపూరిత వ్యర్థ ద్రవ పదార్థాలను ప్రక్కన ఉన్న సముద్రంలో పారబోసింది.

→ డబ్బు లేదా అది కొనగలిగిన వస్తువులు మన జీవితంలో ఒక అంశం మాత్రమే. భౌతికం కాని అంశాలపైన జీవన నాణ్యత ఆధారపడి ఉంటుంది.

→ దశలను పోల్చటానికి ముఖ్యమైన ప్రామాణికాల్లో వాటి ఆదాయం ఒకటిగా పరిగణిస్తారు. ఎక్కువ ఆదాయం ఉన్న దేశాలు తక్కువ ఆదాయం ఉన్న దేశాలకంటే అభివృద్ధి చెందాయి.

→ దేశవాసులందరి ఆదాయమూ కలిపి దేశ ఆదాయం అవుతుంది. ఇది దేశం మొత్తం ఆదాయాన్ని సూచిస్తుంది.

→ ఒకదేశంలోని ప్రజలు మరో దేశ ప్రజలకంటే మెరుగ్గా ఉన్నారా లేదా అనే విషయం తెలుసుకోవడానికి మనం సగటు ఆదాయాన్ని పోలుస్తాం.

→ దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే సగటు ఆదాయం వస్తుంది. సగటు ఆదాయాన్ని తలసరి ఆదాయం అని కూడా అంటారు.

→ దేశాలను వర్గీకరించటానికి ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదికలో ఈ (తలసరి ఆదాయం) ప్రామాణికాన్ని ఉపయోగించింది.

→ 2012 సం||రానికి 12,600 అమెరికన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను “అధిక ఆదాయ దేశాలు” లేదా “ధనిక దేశాలు” అంటారు.

→ 1,035 అమెరికన్ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం ఉండే దేశాలను “తక్కువ ఆదాయ దేశాలు” అంటారు.

→ 1,036 – 12599 అమెరికన్ డాలర్ల మధ్య తలసరి ఆదాయం ఉండే దేశాలను “మధ్య ఆదాయ దేశాలు” అంటారు.

→ అయితే ఒక దశాబ్దం క్రితం భారతదేశం తక్కువ ఆదాయ దేశాల జాబితాలో ఉండేది.

→ పశ్చిమ ఆసియా దేశాలు, మరికొన్ని చిన్న దేశాలు మినహా ధనిక దేశాలను సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలని అంటారు.

→ పోలికకు 'సగటు' ఉపయోగకరంగా ఉన్నా అది ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు.

వ్యక్తులను, ఆకాంక్షలను, లక్ష్యాలను చూసినప్పుడు మెరుగైన ఆదాయమే కాకుండా భద్రత, ఇతరులతో గౌరవింపబడడం, సమానంగా చూడబడటం, స్వేచ్ఛ వంటి లక్ష్యాలు కూడా ఉన్నాయని తెలిసింది.

→ సజీవంగా పుట్టిన ప్రతి వెయ్యిమంది పిల్లల్లో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియచేసే సంఖ్యను "శిశుమరణాల రేటు" అంటారు.

→ ఏడు సం||రాలు, అంతకు మించిన వయస్సు వాళ్లల్లో అక్షరాస్యతను తెలియచేసేది, అక్షరాస్యత శాతం.

→ 6-17 సంవత్సరాల వయస్సు పిల్లల్లో బడికి హాజరవుతున్న పిల్లల శాతంను "నికర హాజరుశాతం" అంటారు.

→ పౌరులు ఉపయోగించుకోగల భౌతిక వస్తువులు, సేవలను కేవలం ఆదాయం సూచించలేదు.

→ వాస్తవానికి జీవితంలో ఎన్నో ముఖ్యమైన వాటిని అందించటానికి, తక్కువ ఖర్చుతో చేయాలంటే ఇటువంటి వస్తువులను, సేవలను సామూహికంగా అందించాలి.

→ ఆదాయ స్థాయి ముఖ్యమైనప్పటికీ అభివృద్ధిని సూచించటానికి అదొక్కటే సరిపోదని గుర్తించారు.

→ గత దశాబ్ద కాలం నుంచి అభివృద్ధికి కొలమానంగా ఆదాయంతో పాటు ఆరోగ్యం, విద్య సూచికలను కూడా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

→ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) ప్రచురించిన మానవ అభివృద్ధి నివేదిక దేశాలను ఆ ప్రజల విద్యాస్థాయి, ఆరోగ్య స్థితి, తలసరి ఆదాయాలను బట్టి పోలుస్తుంది.

→ మానవ అభివృద్ధి నివేదిక – 2013 లో భారతదేశం యొక్క స్థానం (ర్యాంక్) 136.

→ ఆయుః ప్రమాణ రేటు (మా. అ.ని – 2013) ఎక్కువగా కలిగి ఉన్న భారతదేశ పొరుగుదేశం శ్రీలంక.

→ తలసరి ఆదాయం రేటు (మా. అ.ని-2013) ఎక్కువగా కలిగి ఉన్న భారతదేశ పొరుగుదేశం శ్రీలంక.

→ మానవ అభివృద్ధి సూచికలు మొత్తం 177 దేశాల స్థానాలను సూచిస్తుంది.

మానవ అభివృద్ధి సూచికలలో దిగువన ఉండటం ప్రజల జీవితాలలోని కొన్ని అంశాలపై దృష్టి కేంద్రీకరించాలన్న సంకేతాన్ని ఇస్తోంది.

→ హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విద్య విప్లవం, అభివృద్ధి అన్నది నిజంగా సంక్లిష్టమైన విషయమని తెలియచేస్తుంది.

→ హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాలలో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సదుపాయాలు ఉండేలా అక్కడి ప్రభుత్వం చూసింది.

→ 2005 సంవత్సరంలో భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై సగటున ప్రతి విద్యార్థి పై 1,049 రూపాయల ఖర్చు , పెడుతుంటే హిమాచల్ ప్రదేశ్ 2,005 రూపాయలు ఖర్చు పెడుతోంది. , పాఠశాల విద్యలో పది సంవత్సరాలు గడపటం అనేది హిమాచల్ ప్రదేశ్ పిల్లలకు నియమంగా మారిపోయింది.

→ ఆడపిల్ల పట్ల అంతగా వివక్షత లేకపోవటం అనేది హిమాచల్ ప్రదేశ్ లో చెప్పదగిన విషయం.

→ ఇతర రాష్ట్రాలలో పరిస్థితికి విరుద్ధంగా హిమాచల్ ప్రదేశ్ లో పుట్టిన కొన్ని నెలల్లో చనిపోయే పిల్లల్లో మగపిల్లలకంటే ఆడపిల్లల సంఖ్య తక్కువ.

→ భారతదేశం మొత్తంగా కంటే హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విద్య విస్తరణ, అభివృద్ధి గణనీయంగా ఉన్నాయి.

→ అభివృద్ధి లక్ష్యాలలో వైవిధ్యం ఉన్నా వాటి సాధనా మార్గాలు వేరే అయినా అవి అభివృద్ధిలో భాగమే అవుతాయి.

ఆదాయం, తలసరి ఆదాయాలను అభివృద్ధి గణనలో తరచుగా పేర్కొన్నా అవి కొంతమేరకే తప్ప సమగ్ర అభివృద్ధిని సూచించవు. జాతీయాదాయంలో పెరుగుదల కన్పించినప్పటికీ పంపిణీలో చాలా అసమానతలు ఉన్నాయి.

→ ఆరోగ్య, విద్య, సామాజిక సూచికలను పరిగణనలోకి తీసుకోవడంతో మానవాభివృద్ధి భావన విస్తృతమైంది.

→ అందరికీ మెరుగైన విద్య, ఆరోగ్యం ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది.

→ తలసరి ఆదాయం : దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగించగా వచ్చునది ఆ దేశ తలసరి ఆదాయం . సగటు ఆదాయాన్ని "తలసరి ఆదాయం " అని కూడా అంటారు.

→ మానవాభివృద్ధి : అభివృద్ధిని సూచించటానికి ఆదాయ స్థాయితో పాటు ఆరోగ్యం, విద్యా సూచికలలోని పెరుగుదలను కూడా పరిగణనలోకి తీసుకోవడంతో మానవాభివృద్ధి భావన మొదలైనది.

→ ప్రజా సదుపాయాలు : ప్రజలందరికీ అందాల్సిన ఆరోగ్యం, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్తు, విద్యా, ప్రజారవాణా మొదలైన సదుపాయాలను "ప్రజా సదుపాయాలు" అంటారు.

→ విద్య, ఆరోగ్య సూచికలు : దేశంలోని ప్రజల విద్యాయిని, ఆరోగ్య స్థితిని తెలియచేయు సూచికలు. ఉదా : అక్షరాస్యత శాతం, ఆయుఃప్రమాణం రేటు.

→ అక్షరాస్యత శాతం : ఏడు సంవత్సరాలు, అంతకు మించిన వయస్సు వాళ్ళల్లో అక్షరాస్యతను తెలియచేయునది అక్షరాస్యత శాతం.

→ శిశుమరణాల రేటు : సజీవంగా పుట్టిన ప్రతి వెయ్యిమంది పిల్లల్లో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియచేయు సంఖ్య.

HDI : మానవాభివృద్ధి సూచిక.

→ సగటున బదిలో గడిపిన కాలం : 25 సం||రాల వయసు దాటినవాళ్ళు సగటున బడిలో గడిపిన సంవత్సరాలు.

→ పాఠశాల విద్యలో ఉండే : ప్రస్తుతం బడిలో పిల్లలు చేరుతున్నదాన్ని బట్టి బడి ఈడు పిల్లలు బడిలో ఎన్ని సంవత్సరాలు సంవత్సరాలు ఉంటారన్న అంచనా.

→ ఆయు:ప్రమాణ రేటు : వ్యక్తి జీవించే సగటు కాలం. – జాతీయాదాయం : దేశవాసులందరి ఆదాయమును కలిపి "దేశ ఆదాయం" అంటారు. ఇది దేశం మొత్తం ఆదాయాన్ని సూచిస్తుంది.

→ UNDP : ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం.

# Chapter 3 – ఉత్పత్తి, ఉపాధి

ప్రజలు తమ జీవనోపాధికోసం రకరకాల పనులను చేపడతారు.

→ ఈ పనులు ప్రధానంగా మూడు రంగాలుగా విభజిస్తారు.

1. ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్ర వహించే వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులు.
2. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయడం, ఇతర పరిశ్రమలు.
3. వస్తువులను నేరుగా తయారుచేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలు.

→ సాధారణంగా ఈ మూడు రంగాలను ప్రాథమిక (వ్యవసాయ) రంగం, ద్వితీయ (పారిశ్రామిక) రంగం, తృతీయ (సేవా) రంగం అని పిలుస్తారు. ఈ రంగాలలో ఆర్థిక కార్యకలాపాలు చేపట్టే ప్రజలు చాలా పెద్ద మొత్తంలో వస్తువులు, సేవలను ఉత్పత్తి చేస్తారు.

→ దేశ ఆదాయాన్ని లెక్కగట్టటానికి దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు, సేవల విలువను తీసుకుంటారు. ఈ విలువకు ఉపయోగించే సాంకేతిక పదం స్థూల దేశీయోత్పత్తి (GDP).

ప్రతిరంగంలోనూ ఎంతమంది ఉపాధి పొందుతున్నారు, ఎంత మొత్తం వస్తువులు, సేవలు ఉత్పత్తి అవుతున్నాయన్నది GDP ని అంచనా వేయటానికి లెక్కిస్తారు.

→ వేలాది వస్తువులు, సేవలను అంచనా వేయటం అసాధ్యమైన పని, ఈ సమస్యను అధిగమించటానికి ఆర్థికవేత్తలు ఉత్పత్తి అయిన వాటి సంఖ్యను కాకుండా ఆయా వస్తువులు, సేవల విలువను జోడించాలని సూచిస్తారు.

→ మాధ్యమిక వస్తువులను అంతిమ వినియోగదారుడు, అంత్య వస్తువులు తయారుచేయటానికి వీటిని ఉత్పాదకాలుగా వాడతారు.

→ అంతిమ వస్తువుల విలువలో దానిని తయారుచేయటానికి ఉపయోగించిన మాధ్యమిక వస్తువులన్నింటి విలువ ఉంటుంది.

కొనుగోలు చేసిన భౌతిక ఉత్పాదకాల విలువను పరిగణనలోకి తీసుకొని, ఆ తరువాత ఉత్పత్తిదారు శ్రమ, ఇతర ఉత్పాదకాలను ఉపయోగించి తరువాతి దశ వస్తువును తయారుచేశారు. ఇది ఇప్పటికీ ఉన్న విలువకు అదనంగా జోడించినట్లు ఉన్నాయి.

→ ప్రతి దశలోనూ జోడించబడిన అదనపు విలువను మాత్రమే తీసుకోవటం మరొక పద్ధతి.

దీనికి వస్తువుల అమ్మకం విలువలో అంతకుముందు వేరే వ్యక్తి ఉత్పత్తి చేసిన భౌతిక ఉత్పాదకాల విలువను తీసెయ్యాలి.

ఒక సం||లో ఒక రంగంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువుల/సేవల విలువ ఆ సం||రాన్ని, ఆ రంగంలోని మొత్తం ఉత్పత్తిని సూచిస్తుంది. మూడు రంగాల ఉత్పత్తిని కలిపితే దేశ స్థూల దేశీయోత్పత్తి వస్తుంది.

→ ఒక దేశంలో, ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువుల, సేవల విలువను ఇది (GDP) తెలియచేస్తుంది.

→ 1, ఏప్రిల్ నుంచి మార్చి (31 వరకు) వరకు ఉన్న 12 నెలలను "ఆర్థిక సంవత్సరం" అంటారు.

→ స్థూల దేశీయోత్పత్తిని గణించడంలో ద్రవ్యపరమైన లావాదేవీలు లేని వాటిని పరిగణనలోకి తీసికోవడం లేదు.
ఉదా : వంట చేయటం, పిల్లల్ని పెంచడం, గృహ సంబంధ పనులు.

→ భారతదేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలు చేసే ఈ పనులను నేటికీ ద్రవ్యపరమైన చెల్లింపులు చేయడం లేదు.

→ ప్రస్తుతం అభివృద్ధి చెందినవిగా పరిగణింపబడుతున్న దేశాల అభివృద్ధి తొలి దశల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు వాటి GDP పెరుగుదలకు అధికంగా దోహదం చేశాయి.

→ కొత్త ఉత్పత్తి విధానాలు రావటంతో కర్మాగారాలు ఏర్పడి, విస్తరించసాగాయి. ఇంతకుముందు వ్యవసాయ క్షేత్రంలో పనిచేసినవాళ్లు ఇప్పుడు పెద్ద సంఖ్యలో కర్మాగారాలలో పనిచేస్తున్నారు.

→ ఈ దేశాలలో మొత్తం ఉత్పత్తి చేసే వస్తువులు, సేవలు దృష్ట్యా, కల్పించిన ఉపాధి దృష్ట్యా పారిశ్రామిక ఉత్పత్తి ప్రాముఖ్యతను సంతరించుకుంది.

→ రంగాల ప్రాముఖ్యత మారింది. పారిశ్రామిక రంగం ప్రధాన రంగం అయ్యింది. ఉత్పత్తి, ఉపాధుల దృష్ట్యా వ్యవసాయ రంగం క్షీణించింది.

→ గత 50 సం||లలో అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతుంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది.

→ వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు అనే మూడురంగాల ఉత్పత్తి కలిపితే "స్థూల జాతీయోత్పత్తి" వస్తుంది.

→ సేవలలో తిరిగి మూడు రకాలు ఉన్నాయి.

1) ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు :
ప్రభుత్వ పాలన, దేశ రక్షణ, విద్య, వైద్యం, ప్రసార మాధ్యమాలు.

2) ఆర్థిక, బీమా, స్థిరాస్తి సేవలు :
బ్యాంకులు, జీవితబీమా, భవన విక్రయ కంపెనీలు, పోస్టాఫీస్ పొదుపు ఖాతాలు మున్నగునవి.

3) వ్యాపారం, మోటళ్లు, రవాణా, ప్రసారాలు – దూరదర్శిని, టెలిఫోన్, రైల్వేలు, తంతి తపాలా మొదలగునవి.

→ 1972-73, 2009-10 మధ్య 37 సం||రాల కాలంలో వ్యవసాయరంగం వాటి గణనీయంగా క్షీణించింది GDPలో పారిశ్రామిక రంగం ఉత్పత్తి వాటా కొంచెం పెరిగింది. సేవా కార్యకలాపాలలోని మూడింట రెండు రంగాలలో గణనీయమైన వృద్ధి ఉంది.

→ ఒక దేశంలో పనిచేస్తున్న వాళ్ల మొత్తం సంఖ్యకు, ఆ దేశ స్థూల జాతీయోత్పత్తికి మధ్య దగ్గర సంబంధం ఉంది.

→ 2011 జనాభా లెక్కల ప్రకారం 120 కోట్ల జనాభాలో 46 కోట్లమంది పని చేస్తున్నవారు. అంటే ఉత్పాదక కార్యకలాపాలలో భాగస్వాములైన ప్రజలు.

→ స్టూల దేశీయోత్పత్తిలోని వివిధ రంగాల వాటాలో మార్పు వచ్చినంతగా ఉపాధిలో మార్పు రాలేదు.

→ ఇప్పటికీ వ్యవసాయమే ప్రధాన ఉపాధి రంగంగా ఉంది.

→ 1972-73, 2009-10 కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి తొమ్మిది రెట్లు పెరిగింది, కానీ పారిశ్రామిక ఉపాధి మూడు రెట్లు మాత్రమే పెరిగింది.

→ సేవారంగంలో ఉత్పత్తి 14 రెట్లు పెరిగింది కానీ ఉపాధి మాత్రం 5 రెట్లు పెరిగింది.

→ దీని ఫలితంగా దేశంలోని కార్మికులలో సగం కంటె ఎక్కువమంది వ్యవసాయరంగంలో ఉండి ఆరింట ఒక వంతు (1/6 వంతు) ఉత్పత్తికి మాత్రమే దోహదం చేస్తున్నారు.

→ దీనికి విరుద్ధంగా GDPలో 75 శాతం వాటా ఉన్న పారిశ్రామిక, సేవారంగాలు మొత్తం కార్మికులలో దాదాపు సగానికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నాయి.

→ అందరూ ఏదో ఒక పని చేస్తున్నారు కానీ ఎవరికీ పూర్తి పని లేదు, అల్ప ఉపాధి అంటే ఇదే.

→ అందరూ పనిచేస్తున్నట్టు ఉంటుంది కానీ ఎవ్వరికీ తమ పూర్తి, సామర్థ్యానికి తగినట్టుగా పని ఉండటం లేదు. పని లేక నిరుద్యోగిగా ఉంటే అది కనబడుతుంది. కానీ ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనబడదు, అందుకే దీనిని "ప్రచ్ఛన్న నిరుద్యోగం" అని కూడా అంటారు.

→ వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా రైతు కుటుంబం అదనపు ఆదాయం పొందవచ్చు. అంటే వ్యవసాయరంగం నుంచి చాలామంది వెళ్ళిపోయి వేరే రంగాలలో పనిచేసినప్పటికీ వ్యవసాయ ఉత్పత్తి తగ్గదు.

→ ఈ రకమైన అల్ప ఉపాధి ఇతర రంగాలలో కూడా ఉండవచ్చు.
ఉదా : దినసరి కూలీలు.

→ సేవారంగం అభివృద్ధి చెందినా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగటం లేదు.

→ ఉపాధి తీరుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు పరిశీలించటానికి ఉపాధికి సంబంధించి మరొక వర్గీకరణ – వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు.

→ 92% కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తుండగా కేవలం 8% మంది మాత్రమే వ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారు.

→ ఉపాధి షరతులు ఉండి నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు. ఇవి ప్రభుత్వం వద్ద నమోదు చేసుకుని ఉంటాయి.

→ కొన్ని క్రమబద్ధ ప్రక్రియలు, విధానాలు ఉండటం వల్ల కూడా వీటిని "వ్యవస్థీకృత రంగం" అంటారు. ఈ రంగంలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది.

→ అవ్యవస్థీకృత రంగంలో చిన్న చిన్న సంస్థలు అక్కడక్కడా ఉంటాయి. ఇవి సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.' భద్రత ఉండదు. ఉద్యోగులకు జీతం తక్కువ.

→ కార్మికులలో సగం శాతం స్వయం ఉపాధి పొందుతున్నవారే.

→ వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలు అందరూ కోరుకుంటారు.

→ భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని 80% కుటుంబాలు సన్న, చిన్నకారు రైతుల కిందకు వస్తాయి.

→ షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన అధికశాతం కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో ఉన్నారు.

→ కాబట్టి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవ్యవస్థీకృత రంగ కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం.

→ 2004-05 సం||లో మొత్తం కార్మికులలో 92% మంది అవ్యవస్థీకృత రంగంలో ఉండగా, మొత్తం ఉత్పత్తిలో సగానికి (50%) దోహదం చేశారు.

→ అంటే కేవలం 8% కార్మికులు భద్రతతో కూడిన మంచి ఉద్యోగం ఉండి మొత్తం వస్తువులు, సేవలు (50%)లోనికి దోహదం చేశారు.

→ పరిశ్రమలు, సేవల్లో ఉత్పత్తి పెరిగింది కాని దానికి తగ్గట్లుగా ఉపాధి పెరగలేదు.

→ ఉత్పత్తిలో పెరుగుదల వల్ల కార్మికులలో 8% మంది మాత్రమే ప్రయోజనం పొందుతున్నారు.

→ ప్రస్తుతం కొత్త ఉపాధి అవకాశాలను కల్పించుటయే కాదు యంత్రాలతో, సమర్థంగా పనిచేయటంలో ప్రజలకు శిక్షణ కూడా ఇవ్వాలి.

→ స్థూల దేశీయోత్పత్తి : ఒక సంవత్సర కాలంలో ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేసిన అంత్య వస్తు సేవల విలువనే స్థూల దేశీయోత్పత్తి (GDP).

→ అంత్య వస్తువులు : వినియోగానికి సిద్ధంగా ఉన్న వస్తువులు. ఉదా : ఇడ్లీ, దోశలు, నోటుపుస్తకం

→ ఉపాధి బదిలీ : ఒక రంగం నుంచి మరొక రంగానికి ఉపాధి బదిలీ అవ్వటం.

→ వ్యవస్థీకృత రంగం : కొన్ని క్రమబద్ధ ప్రక్రియలు, విధానాలు ఉండి నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలున్న రంగం.
ఉదా : భారీ పరిశ్రమలు

→ అవ్యవస్థీకృత రంగం : ఉద్యోగాలలో కాని, జీతాల స్థాయిలో కానీ ఒక నియత పద్ధతి లేని కార్మికులు, కర్షకులు ఉండే చిన్న చిన్న సంస్థలను అవ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు.
ఉదా : చేతి పనులు, చేనేత, బీడీల తయారీ.

→ ప్రాథమిక రంగం : వ్యవసాయానికి అనుబంధ వృత్తులు, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులు, (ఉత్పత్తి ప్రక్రియల ప్రకృతి ప్రధాన పాత్ర వహించే పనులు) ప్రాథమిక రంగంగా చెబుతారు.

→ ద్వితీయ రంగం : యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయడం, ఇతర పరిశ్రమలు ద్వితీయ రంగానికి చెందినవి.

→ తృతీయ రంగం : వస్తువులు నేరుగా తయారుచేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలు.

→ మాధ్యమిక ఉత్పాదకాలు : వినియోగ ఉత్పత్తి (అంతిమ వస్తు, సేవ) తయారుచేయటానికి ఉపయోగించే వస్తువులను "మాధ్యమిక ఉత్పాదకాలు" అంటారు. వీటిని ఉత్పాదకాలుగా వాడతారు.

→ ప్రచ్ఛన్న నిరుద్యోగం : అందరూ పనిచేస్తున్నట్టు ఉంటారు కానీ ఎవ్వరికీ తమ పూర్తి, సామర్థ్యానికి తగినట్లుగా పని ఉండదు. ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనపడదు. దీనినే "ప్రచ్ఛన్న నిరుద్యోగం" అంటారు.

→ నిరుద్యోగం : అమలులో వేతనాలకు పనిచేయటానికి ఇష్టపడ్డా పని దొరకని పరిస్థితి.

→ అల్ప ఉపాధి : పూర్తి సామర్థ్యానికి తగినట్లుగా, తగినంతగా పని దొరకని స్థితి.

→ ఆర్థిక సంవత్సరం : ఏప్రిల్ నెల నుండి ప్రారంభమయ్యి మార్చితో ముగుస్తుంది. సాధారణంగా ఈ సం||లో (12 నెలల్లో) జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి తెలియజేస్తుంది.

# Chapter 4 – భారతదేశ శీతోష్ణస్థితి

→ ఏదైనా ఒక ప్రాంత శీతోష్ణస్థితిని అంచనా వేయడానికి 30 సం||రాలను లెక్కగా తీసుకుంటారు.

→ ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, గాలివేగం, గాలిలో తేమ, వర్షపాతం ఇవి వాతావరణంలోని అంశాలు.

→ శీతోష్ణస్థితి కారకాలు : అక్షాంశం, భూమికి – నీటికి గల సంబంధం, భౌగోళిక స్వరూపం, ఉపరితల గాలి ప్రసరణ.

→ భారతదేశంను కర్కటరేఖ రెండు సమభాగాలుగా చేస్తుంది.

→ భూమితో పోలిస్తే సముద్రం చాలా నిదానంగా వేడెక్కుతుంది. నిదానంగా చల్లబడుతుంది.

→ ట్రేడ్ విండ్స్ అంటే ఒకే దిశలో స్థిరంగా పయనించేగాలులు అని అర్థం.

→ ఉత్తరార్ధ భూగోళంలోని వ్యాపార పవనాల మేఖలలో భారతదేశం ఉంది.

→ సాధారణంగా వేసవి ముగిసే సమయంలో దక్కన్లో తొలకరి జల్లులు పడతాయి. వీటినే ఆంధ్రప్రదేశ్ లో "మామిడి జల్లులు" అంటారు.

→ ఉష్ణ ప్రాంతంలో సుమారుగా 20° ఉ|| – 20°ద|| అక్షాంశాల మధ్య ఋతుపవనాలు ఏర్పడతాయి.

→ నైఋతి ఋతుపవనాలను భారతదేశం 2 భాగాలుగా విభజిస్తుంది. అవి,

1. అరేబియా సముద్రం శాఖ
2. బంగాళాఖాతం శాఖ

→ భారతదేశ సాంప్రదాయం ప్రకారం రెండేసి నెలలు ఉండే ఆరు ఋతువులుగా సంవత్సరం విభజించబడుతుంది.

→ ఓజోన్ పొర భూమిపై వాతావరణాన్ని కాపాడుతుంది.

→ ప్రస్తుతం భూగోళం వేడెక్కడానికి మానవులే కారణం.

→ భూగోళం వేడెక్కడానికి అడవుల నిర్మూలన ఒక కారణం.

→ హిమాలయాల్లోని హిమపర్వతాలు వేగంగా కరగటం వల్ల చేపల ఆవాస ప్రాంతం ప్రభావితమయ్యి. మంచినీటి చేపలు పట్టే వాళ్ళ జీవనోపాధులు ప్రభావితమౌతాయి.

→ క్లైమోగ్రాఫ్ : శీతోష్ణస్థితిలో ముఖ్యమైన ఉష్ణోగ్రత, వర్షపాతాలను చూపించే, గ్రాఫ్ ను "క్లైమోగ్రాఫ్" అంటారు.

→ వాతావరణం : ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ స్థితులను 'వాతావరణం' అంటారు.

→ ఋతుపవనాలు : ఒక నిర్దిష్ట సమయంలో వీచే గాలులను "ఋతుపవనాలు" అంటారు. ఇవి వర్షాన్ని తీసుకొని వస్తాయి.

→ సూర్యపుటము : భూమి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణము.

→ పీడన మండలాలు : భూగోళం పై వివిధ పీడన మండలాలు కలవు. అధిక పీడన మండలాలు, అల్పపీడన మండలాలు.

→ భూగోళం వేడెక్కడం : నేటి కాలంలో భూమిపై ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతుండటాన్ని "భూగోళం వేడెక్కడం" అంటారు.

→ జెట్ ప్రవాహం : భారతదేశ శీతోష్ణస్థితి ఉపరితల వాయు ప్రవాహాల వల్ల కూడా ప్రభావితం అవుతుంది. ఈ ప్రవాహాలను "జెట్ ప్రవాహం " అంటారు.

## Chapter 5 – భారతదేశ నదులు, నీటి వనరులు

→ భారతదేశ నదీ జలవ్యవస్థ మూడు భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది.→ పుట్టుక ఆధారంగా భారతదేశ నదీ జలవ్యవస్థను రెండుగా విభజించవచ్చు.

→ ఉపరితల ప్రవాహం అంటే భూమి మీద వాగులు, కాలువలు, నదులు వంటి వాటిల్లోని నీటి ప్రవాహం.

→ వరద వంటి పరిస్థితుల్లో ఎక్కువ నీళ్ళు ఉండి, అది నేల లోపలి పొరల్లోకి ఇంకకపోతే మొక్కల వేళ్ళు దెబ్బతింటాయి. కరవు పరిస్థితులలో వేళ్ళ ప్రాంతంలో తగినంత తేమ లేకపోతే పంటలు ఎండిపోతాయి.

→ చాలా లోతుల నుండి మనం తోడే నీరు వేల సంవత్సరాల నుండి నిల్వ అయి ఉంటుంది.

→ తుంగభద్రానదీ పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు.

→ చెట్లను విస్తృతంగా నరికివేయడం, గనులు తవ్వడం వంటి వాటి వల్ల అడవులు క్షీణిస్తున్నాయి.

→ కుద్రేముఖ్ లో ఇనుప ఖనిజం, శాండూర్ వద్ద మాంగనీసు త్రవ్వకాల వల్ల పరీవాహక ప్రాంతంలో నేలకోత ఎక్కువయ్యి సాంప్రదాయ చెరువులు, చిన్న జలాశయాలు, తుంగభద్ర జలాశయం పూడికకు గురి అవుతున్నాయి.

→ నీటి సమస్యలు వేసవిలో మరింత తీవ్రమవుతాయి.

→ గత కొద్ది దశాబ్దాలుగా భూగర్భజలాలు గృహ అవసరాలకు, వ్యవసాయానికి. ముఖ్యమైన వనరుగా మారాయి.

→ అనేక రాష్ట్రాలలో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి.

→ భూగర్భ జలాలపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు ఉంటుంది.

→ భూగర్భంలో ప్రవహిస్తున్న నీటికి సరిహద్దులుండవు.

→ రోడ్లు, నదులు, ఉద్యానవనాలు, అంతర్భూజలం అందరికీ చెందే 'ప్రజా ఆస్తి' గా భావించాలి. నీళ్ళు అన్నవి ప్రవహించే ఉమ్మడి వనరు అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం.

→ ప్రవాహ వనరులు : భూమి మీద భౌతిక పరిస్థితులకు అనుగుణంగా ఒకచోట నుండి ఇంకో చోటికి ప్రవహించే వనరులు.
ఉదా : ప్రవహించే నీరు, సూర్యరశ్మి.

→ అంతర్భూజలం : భూమి ఉపరితలానికి అడుగున ఉన్న జలం, ఈ జలం సహజంగా నేలకి రాతిపొరకు మధ్యలో ఉంటుంది.

→ నీటి ప్రవాహ వ్యవస్థ : నీరు కాలువలు, నదులు మొదలైన రూపాలలో పుట్టి ప్రవహిస్తుంది. ఈ ప్రవహించే విధానాన్ని నీటి "ప్రవాహవ్యవస్థ" అంటారు.

→ జల పంపిణీ చట్టం : నదుల జలాల్ని అది ప్రవహించే ప్రాంతాల వారు సహేతుకంగా పంచుకునేందుకు చేయబడిన చట్టం.

→ భూగర్భ నీటి వనరు : భూమిలోపల పొరల్లో ఉన్న నీరు.

→ పరీవాహక ప్రాంతం : నది ప్రవహించే ప్రాంతం.

→ కరవు : చాలాకాలం వర్షాలు లేక, పంటలు లేక ఏర్పడే పరిస్థితులు.

→ నీళ్లు నేలలోపలికి ఇంకటం : చిన్న చిన్న రంధ్రాల ద్వారా లేదా వేరే ఇతర మార్గాల ద్వారా నీరు లోపలికి ఇంకటం.

# Chapter 6 ప్రజలు

→ మనం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ 'జనాభా పెరుగుదల'ను నిందిస్తుంటాం.

→ దేశంలోని జనాభాకు సంబంధించిన సమాచారాన్ని భారతదేశ జన గణన అందిస్తుంది.

→ 'సెన్సెస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

→ 2011లో భారతదేశ జనాభా 121,01,93,422. వీరిలో పురుషులు 62,37,24,248 మంది, స్త్రీలు 58,64,69,174 మంది.

→ ఒక దేశ జనాభాను వయస్సును బట్టి పిల్లలు (15 సం||ల లోపువారు), పనిచేసేవారు (15-59 సం||లు), వృద్ధులు (59 సం||లు పైబడినవారు) గా విభజిస్తారు.

→ జనాభాలో ప్రతి వెయ్యిమంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది లింగ నిష్పత్తి.

→ ఏడేళ్లు పైబడి ఉండి ఏదైనా భాషలో అర్థవంతంగా చదవటం, రాయటం చేయగలిగితే వారిని అక్షరాస్యులంటాం.

→ భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినపుడు జనాభాలో 12 శాతమే అక్షరాస్యులు.

→ ఒక దేశంలో లేదా ప్రాంతంలో ఒక నిర్దిష్ట కాలంలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభాలో మార్పు అంటాం.

→ ప్రతి దశాబ్దానికి అదనంగా చేరిన మనుషుల సంఖ్య, జనాభా పెరుగుదలను సూచిస్తుంది.

→ 1900 సం||తో పోల్చితే నేడు మరణాల శాతం గణనీయంగా తగ్గింది. జననాల శాతం ఎక్కువగా ఉండడానికి తగ్గుతున్న మరణాల శాతం తోడై జనాభా వేగంగా పెరగసాగింది.

→ మహిళలు పునరుత్పత్తి చివరి వరకు జీవించియుండి, ప్రస్తుత తీరు ప్రకారం పిల్లలను కంటే పుట్టే మొత్తం పిల్లలను "ఫెర్టిలిటీ శాతం" అంటాం. భారతదేశ ప్రస్తుత ఫెర్టిలిటీ శాతం 2.7, ఆంధ్రప్రదేశ్ లో ఇది 1.9 శాతం.

→ 2011లో భారతదేశ జనసాంద్రత 382.

→ ఐరోపా ఖండం జనాభా రానున్న శతాబ్దాలలో తగ్గనుందని భావిస్తున్నారు.

→ జనాభా పెరుగుదల : ఒక దశాబ్దానికి చేరిన అదనపు మనుషుల సంఖ్యను "జనాభా పెరుగుదల" అంటాం. ఉదా : 2011 జనాభా నుండి 2001 జనాభాను తీసివేయగా వచ్చు జనాభాను జనాభా పెరుగుదల అంటాం.

→ జనసాంద్రత : ఒక చదరపు కిలోమీటరుకు సగటున నివసించే జనాభాను "జనసాంద్రత" అంటాం.

→ లింగ నిష్పత్తి : జనాభాలో ప్రతి వెయ్యిమంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది లింగ నిష్పత్తి.
2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి 940 : 1000

– ఆంధ్రప్రదేశ్ లో 970 : 1000

– అమెరికా 1050 : 1000

→ ఫెర్టిలిటీ శాతం : ఒక మహిళ పునరుత్పత్తి వయస్సు చివరి వరకు జీవించి ఉండి, పుట్టే మొత్తం పిల్లలను "ఫెర్టిలిటీ శాతం" అంటాం.

→ జనాభా విస్తరణ : జనాభా ఏయే ప్రాంతాల్లో ఏ రకంగా ఉన్నదో తెలిపేదే జనాభా విస్తరణ. ఒక ప్రాంత జనసాంద్రత మనకు ఆ ప్రాంత జనాభా విస్తరణలో తెలియజేస్తుంది.

→ అక్షరాస్యత శాతం : ఏడేళ్ల పైన ఉండి ఏదైనా ఒక భాషలో అర్థవంతంగా చదవగలగడం / రాయగలగడం చేస్తే వారిని అక్షరాస్యులంటారు. జనాభాలో వీరి శాతాన్ని "అక్షరాస్యతా శాతం" అంటారు.

→ భ్రూణహత్య : మగ పిల్లవాడు కావాలనుకోవడం వలన గర్భంలో ఉంది ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే చంపేయడాన్ని "భ్రూణహత్య (అబార్షన్)" అంటాం.

# Chapter 7 ప్రజలు – నివాస ప్రాంతాలు

→ ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినే నివాస ప్రాంతం అంటాం.

→ నివాసప్రాంతంలో విద్య, మతపర, వాణిజ్యం వంటి విభిన్న కార్యక్రమాలు ఉంటాయి.

→ మానవులు సుమారుగా 1.8 లక్షల సంవత్సరాలపాటు వేటగాళ్లుగా గుంపులుగా జీవించారు. అప్పుడు వారు వ్యవసాయం చేసేవారు కాదు.

→ మానవుడు 10,000 సంవత్సరాల క్రిందట వ్యవసాయానికి, ఆహార ఉత్పత్తికి పూనుకున్నాడు. స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు.

→ వ్యవసాయం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రకృతిలోని రీతులను అర్థం చేసుకోవడం, ఆకాశంలో గ్రహాల కదలికలు వంటివి గమనించడానికి వాళ్లకు తీరికసమయం చిక్కింది. జనాభా కూడా పెరిగింది.

→ వృత్తి పనివారు వలసలు రావటంతో వ్యవసాయం చేయని ప్రజలు ఉండే ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చెందాయి.

→ ప్రతి నగరానికి వివిధ రకాల ప్రాంతాలు రూపొందించడానికి, కేటాయించడానికి రూపొందించేదే మాస్టర్ ప్రణాళిక.

→ ఉపాధి కోసం నగరానికి వచ్చిన వారు భూమిని ఆక్రమించుకోవడం (నదీ తీరాలు, చెరువు గట్లు, ప్రభుత్వ భూములు మొదలగునవి), ఎవరి సహకారం లేకుండా, సదుపాయాలు లేకుండా నివాసాలు ఏర్పాటు చేసుకొనేవారు.

→ 19వ శతాబ్దంలో విశాఖపట్టణంపై ఆధిపత్యం కోసం బ్రిటిష్.. ఫ్రెంచ్ దేశాలు నావికా యుద్ధానికి దిగాయి.

→ గ్రామాలలో జరిగే వారం సంతలు ఇతర ప్రాంతాలతో సంబంధాలకు ముఖ్య వేదికలయ్యాయి.

→ నివాసప్రాంత లక్షణాలలో వైవిధ్యత పెరుగుతున్న కొద్దీ వాటిలోని సంక్లిష్టత పెరుగుతుంది.

→ భారతదేశంలో జనాభాలో మూడింట ఒక వంతు పట్టణాలు, నగరాలలో నివసిస్తున్నారు.

→ భారతదేశంలో కోటి జనాభా దాటిన నగరాలు ముంబై, ఢిల్లీ, కోల్‌కతా.

→ పట్టణీకరణ పెరుగుతున్నప్పటికీ ఇందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేదు.

→ పట్టణ ప్రాంతాలలో పేదరికస్థాయి తక్కువగా ఉన్నప్పటికీ అధిక ఆదాయం , తక్కువ ఆదాయం, మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది.

→ భారతదేశంలో రూపుదిద్దుకుంటున్న విమానాశ్రయ నగరాలు – బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఢిల్లీ), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (హైదరాబాదు).

→ నివాస ప్రాంతం : ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినే 'నివాస ప్రాంతం' అంటాం.

→ స్థలం : స్థలం లేదా ప్రదేశం ఒక ప్రాంత లక్షణాలను తెలియజేస్తుంది. మిట్టపల్లాలు, సముద్ర మట్టానికి ఎంత ఎత్తులో ఉంది, నీటి లభ్యత, నేల రకాలు, భద్రత, ప్రకృతి శక్తుల నుండి రక్షణ వంటివి.

→ పరిస్థితి : 'పరిస్థితి' ఆ ప్రాంతానికి (గ్రామం/పట్టణం) ఇతర ప్రదేశాలతో సంబంధాన్ని తెలియజేస్తుంది.

→ పట్టణ : 5000 నుంచి ఒక లక్ష మధ్య గల జనాభా ఉన్న ప్రాంతాన్ని 'పట్టణం' అంటాం.

→ గ్రామీణ : 5000 కంటే తక్కువ జనాభా గల ప్రాంతం.

→ తరతమస్థాయి : ఇద్దరి మధ్య గాని ఎక్కువమంది మధ్యగాని ఉండే స్థాయీ భేదం.

→ మహానగరాలు : జనాభా కోటిని మించి గల నగరాలు
ఉదా : ముంబై, ఢిల్లీ, కోల్ కతా.

→ విమానాశ్రయ నగరాలు : పెద్ద విమానాశ్రయాల చుట్టూ ఏర్పడుతున్న కొత్తరకపు నివాస ప్రాంతాలను విమానాశ్రయ నగరాలు అంటాం.

→ పట్టణీకరణ : ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులను చేపడుతూ నగరాలు, పట్టణాలలో నివాసం ఏర్పరచుకుంటున్నారు. దీనినే 'పట్టణీకరణ' అంటాం.

→ మెట్రోపాలిటన్ నగరం : పది లక్షలు నుండి కోటి మధ్య జనాభా ఉన్న నగరాలను మెట్రోపాలిటన్ నగరం అంటాం.
ఉదా : చెన్నై, హైదరాబాదు, అహ్మదాబాదు.

→ సాంప్రదాయ జీవనోపాధులు: ప్రజలు తరతరాలుగా జీవనం కోసం కొనసాగిస్తున్న వృత్తులను సంప్రదాయ జీవనోపాధులు అంటాం.
ఉదా : పాల కోసం గేదెలను పెంచడం, మట్టి కుండల తయారీ, వెదురుతో బుట్టలు అల్లడం మొదలగునవి.

## Chapter 8 ప్రజలు – వలసలు

→ ఒక వ్యక్తి పుట్టిన స్థానాన్ని 'జన్మస్థానం' అంటాం.→ ఆడవాళ్లలో వలస వెళ్లడానికి వివాహం ప్రధాన కారణం కాగా పురుషులలో ఉపాధి ప్రధాన కారణం.

→ గ్రామీణ ప్రాంతాలలో తగినన్ని ఉపాధి అవకాశాలు లేనందున తగినంత ఆదాయం లేనందున వలస వెళుతున్నారు.

→ పట్టణాలలో ఉపాధి లభించుటకు పరిచయాలు, సంబంధాలు చాలా కీలకం.

→ జాతీయ సర్వేలలో వలస కాలపరిమితి కనీసం ఆరునెలలుగా నిర్ణయించారు.

→ మహారాష్ట్రలో కొయినా ఆనకట్ట నిర్మించిన తరువాత 1970 దశాబ్ద ఆరంభం నుండి పెద్ద ఎత్తున చెరుకు సాగు ప్రారంభించారు.

→ వలస వెళ్లిన వారిపై వలస ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వాతావరణం, ఆహారం, సామాజిక రంగాల్లో మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

→ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో 1/3 వంతు కుటుంబాలు వలస సభ్యులు పంపించే డబ్బుపై ఆధారపడతారు.

→ భారతదేశం నుండి పశ్చిమాసియాకు వెళుతున్న 30 లక్షల వలస వ్యక్తులలో ఎక్కువ మంది సౌదీ అరేబియా, యు.ఏ.ఇ దేశాలకు వెళుతున్నారు. వీరిలో కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల వారు అధికం.

→ కేరళ మొత్తం ఆదాయంలో అయిదింట ఒక వంతు పశ్చిమాసియాలో పనిచేస్తున్న వారు పంపించే డబ్బుతో సమకూరుతుంది.

→ భారతదేశీయులు విదేశాలకు వలస వెళ్లి పనిచేయటాన్ని 1983 వలసల చట్టం పర్యవేక్షిస్తుంది.

→ సాంకేతిక నైపుణ్యం, వృత్తి అనుభవం గల భారతీయులు ఎక్కువగా అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియాతో పాటు జర్మనీ, నార్వే, జపాన్, మలేషియా వంటి దేశాలకు కూడా వలస వెళుతున్నారు.

→ వలస : విద్య, ఉపాధి, మెరుగైన అవకాశాల కోసం ఒక ప్రాంతంలోని ప్రజలు మరో ప్రాంతానికి ఆరు నెలలకు తక్కువ కాకుండా వెళ్లడాన్ని వలస అంటాం.

→ విదేశాలకు వలస : ఒక దేశం నుండి మరో దేశానికి వలస వెళ్ళడాన్ని విదేశాలకు వలస అంటాం.

→ అంతరరాష్ట్ర వలస : ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వలస వెళ్ళటాన్ని అంతర రాష్ట్ర వలస అంటాం.

→ కాలానుగుణ వలస : తాత్కాలిక వలస.

→ దేశ సరిహద్దు : ఒక దేశ జాతీయ సరిహద్దునే ఆ దేశ సరిహద్దు అంటాం.

# chapter 9 – రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

→ పంజాబ్, హర్యానాలతో పాటు పశ్చిమ ఉత్తరప్రదేశ్ వ్యవసాయపరంగా సంపన్న ప్రాంతం. ఇది సారవంతమైన గంగానది ఒండ్రు నేలలను కలిగి ఉంది.

→ వ్యవయసాయ ఉత్పత్తికి భూమి చాలా కీలకమైన అంశం.

→ ఒకే విస్తీర్ణంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగుచేయడాన్ని 'బహుళ పంటల సాగు' అంటారు.

→ రాంపురంలో బాగా అభివృద్ధి చెందిన నీటి పారుదల వ్యవస్థ ఉన్నందువలన రైతులు సంవత్సరంలో 3 పంటలు సాగుచేస్తున్నారు.

→ భూమి, నీరు వంటి సహజ వనరులను అధికంగా ఉపయోగించడం వలన దిగుమతులు, ఉత్పత్తి పెరిగాయి.

→ రసాయనిక ఎరువులు, పురుగుల మందులు అధికంగా, ఇష్టానుసారంగా వాడటం వలన భూసారం తగ్గుతుంది.

→ రాంపురం జనాభా 2660. అక్కడ వివిధ కులాలకు చెందిన 450 కుటుంబాలున్నాయి.

→ ప్రజలకు వస్తువులు, సేవలను అందించడమే ఉత్పత్తి ఉద్దేశం.

→ భూమి, శ్రమ, పెట్టుబడి, జ్ఞానం – ఈ నాల్గింటిని ఉత్పత్తి కారకాలంటాం.

→ భూమిలేని కుటుంబాల నుంచి, చిన్న రైతు కుటుంబాల నుంచి వ్యవసాయ కార్మికులు వస్తారు.

→ ఒకే పని చేస్తున్నప్పటికీ ఆడవారి కంటే మగవారికే కూలీ ఎక్కువ లభిస్తుంది.

→ నిర్వహణ పెట్టుబడి కోసం చాలా మంది రైతుల అప్పులు చేస్తారు. ఇటువంటి అప్పుల మీద వడ్డీ ఎక్కువ.

→ రైతులు తమ ఉత్పత్తిలో కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకోగా బజారులో అమ్మేదాన్ని మిగులు అంటాం.

→ వ్యవసాయ పనులలో కొన్ని సార్లు నష్టం కూడా వస్తుంది. ప్రకృతి వైపరీత్యాలు, పురుగుల వలన పంట నష్టపోయినపుడు ఇలా నష్టం రావచ్చు.

→ గ్రామీణ ప్రాంతాలలో గత కొంత కాలంగా రవాణాపై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య పెరుగుతుంది.

→ రాంపురంలో వ్యవసాయేతర కార్యక్రమాలలో పాడి పరిశ్రమ, చిన్న తరహా వస్తువుల తయారీ, దుకాణాలు, రవాణా రంగం ప్రధానమైనవి.

→ ఉత్పత్తి కారకాలు : భూమి, శ్రమ, పెట్టుబడి, జ్ఞానము – ఈ నాల్గింటిని ఉత్పత్తి కారకాలంటారు.

→ భూమి : ఒక సహజ ఉత్పత్తి కారకము.

→ శ్రమ : శ్రమ అనగా కేవలం కార్మికులు చేసే శారీరక శ్రమేకాకుండా ఉత్పత్తికి అవసరమైన మానవ ప్రయత్నాలన్నింటినీ ఇది సూచిస్తుంది.

→ నిర్వహణ పెట్టుబడి : ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే ముడిసరుకు, ఖర్చుచేయవలసిన డబ్బును నిర్వహణ పెట్టుబడి అంటాం.

→ స్థిర పెట్టుబడి : రైతులు ఉపయోగించే నాగలి నుండి ట్రాక్టరు వరకు అనేక పనిముట్ల కొనుగోలు, మరమ్మత్తు, నిర్వహణలకయ్యే ఖర్చును స్థిర పెట్టుబడి అంటారు.

→ మిగులు : పండిన పంటలో కుటుంబ అవసరాలకు పోను అమ్మగలిగే ఫలసాయాన్ని మిగులు అంటారు.

→ వ్యవసాయ కార్యకలాపాలు : పంటలో పండించేందుకు నిర్వహించు సమస్త కృత్యాలను వ్యవసాయ కార్యక్రమాలు అంటాం.

→ వ్యవసాయేతర కార్యక్రమాలు : వ్యవసాయం కాకుండా నిర్వహించు ఉత్పత్తి, సేవలను వ్యవసాయేతర కార్యక్రమాలంటాం.
ఉదా : పాడి పరిశ్రమ, చిన్న తరహా వస్తువుల తయారీ దుకాణాల నిర్వహణ మొదలగునవి.

## Chapter – 10 ప్రపంచీకరణ

→ 20వ శతాబ్దం చివరిలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ముఖ్య పరిణామాల్లో ప్రపంచీకరణ ఒకటి.

→ 19వ శతాబ్దంలో విదేశీ వ్యాపారం, విదేశాలలో పెట్టుబడులు, కార్మికుల వలసలు వేగం పుంజుకున్నాయి.

→ ఈనాడు వృత్తి నైపుణ్యం ఉన్న ప్రజల వలసలకు గిరాకీ ఉంది.

→ ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని చేపట్టే లేదా ఉత్పత్తిని నియంత్రించే సంస్థలను బహుళజాతి సంస్థలు అంటాం.

→ భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర పరికరాలు వంటి వాటికోసం బహుళజాతి సంస్థలు ఖర్చు పెట్టే మొత్తాన్ని విదేశీ పెట్టుబడులు అంటాం.

→ బహుళజాతి కంపెనీలు ఆయాదేశాల స్థానిక కంపెనీలతో కలిసి ఉత్పత్తి చేపట్టడాన్ని జాయింట్ వెంచర్లు అంటారు.

→ బహుళజాతి సంస్థల కారణంగా దూరప్రాంతాలలోని ఉత్పత్తి మధ్య అనుసంధానం ఏర్పడుతుంది.

→ దేశాల మధ్య అనుసంధానంగా చాలా కాలంగా వాణిజ్యం ఉంటుంది.

→ ప్రపంచీకరణకు ముఖ్య కారణం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం.

→ ప్రభుత్వం విధించిన అవరోధాలను, పరిమితులను తొలగించడాన్ని ఆర్థిక సరళీకరణ అంటారు.

→ నేడు ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు వంటి ప్రపంచ పాలనా సంస్థలు ప్రపంచంలోని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

→ అమెరికా GDP లో వ్యవసాయం వాటా 1% కాగా మొత్తం ఉపాధి 0.5% మాత్రమే వ్యవసాయరంగంలో ఉన్నారు.

→ 1991 నుండి భారతదేశం ఆర్థిక సరళీకరణ విధానాలను అవలంబించింది.

→ టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, రాన్బాక్సీ మొదలగునవి మన దేశానికి చెందిన బహుళజాతి సంస్థలు.

→ భారతదేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్థిక మండలులు' ఏర్పాటు చేశాయి.

→ ప్రపంచీకరణ వలన జాతీయ రాజ్యాలు అంతరించిపోతాయని కొందరు భయపడుతున్నారు.

→ బహుళజాతి సంస్థలు (MNCs) : ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని చేపట్టే లేదా ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను 'బహుళజాతి సంస్థలు' అంటారు.

→ జాతీయ రాజ్యం : ఒక ప్రాంతం, జాతి వంటి వాటి ఆధారంగా సంఘటితమై రాజకీయంగా దేశాలను గుర్తించడం ద్వారా ఏర్పడ్డవే జాతీయ రాజ్యాలు.

→ సాంకేతిక పరిజ్ఞానం : సాంకేతిక జ్ఞానాన్ని కలిగియుండుటను 'సాంకేతిక పరిజ్ఞానం' అంటాం.

→ విదేశీ పెట్టుబడి : భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర పరికరాలు వంటి వాటి కోసం బహుళజాతి సంస్థలు పెట్టే మొత్తాన్ని 'విదేశీ పెట్టుబడులు' అంటారు.

→ విదేశీ వాణిజ్యం : ఇతర దేశాలతో జరుపు వాణిజ్యాన్ని విదేశీ వాణిజ్యం అంటాం.

→ సరళీకృత ఆర్థిక విధానం : ఎగుమతి, దిగుమతి రంగాలలో ప్రభుత్వం తక్కువ పరిమితులను విధించడాన్ని సరళీకృత ఆర్థిక విధానం అంటాం.

# Chapter – 11 ఆహార భద్రత

→ 1943-45 సం||రాలలో బెంగాల్ కరవు వల్ల బెంగాల్, అసోం, ఒడిశాలలో 30-50 లక్షల మంది చనిపోయారు.

→ 'ఆహార భద్రతకు' సరిపోయేటంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయటం ముఖ్యమైన అవసరం.

→ హెక్టారుకు లభించే పంట దిగుబడిని పెంచటానికి అవసరమైన ఉత్పాదకాలను సక్రమంగా వినియోగించుకోవాలి. (గత కొద్ది దశాబ్దాలుగా సాగు కింద ఉన్న భూమి ఇంచుమించు స్థిరంగా ఉంది కాబట్టి)

→ తలసరి ఆహార ధాన్యాల లభ్యత సరిపడా ఉండాలి; కాలక్రమంలో పెరుగుతూ ఉండాలి. కాని ఆహారధాన్యాల ఉత్పత్తి, లభ్యతల మధ్య తేడా ఉంది.

→ సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు = సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి (ఉత్పత్తి – విత్తనం, దాణా, వృథా) + నికర దిగుమతులు (దిగుమతులు – ఎగుమతులు) – ప్రభుత్వ నిల్వలలో తేడా (సంవత్సరం ముగిసేనాటికి ఉన్న నిల్వలు – సంవత్సరం ఆరంభం నాటికి ఉన్న నిల్వలు).

→ సగటున ప్రతి వ్యక్తికి, ప్రతిరోజూ లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు = (సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు ÷ జనాభా)/ 365.

→ ఉత్పత్తి కాకుండా ఒక సంవత్సరంలో ఆహార ధాన్యాల లభ్యత పెంచటానికి దిగుమతులు ఒక మార్గం.

→ ఆహార లభ్యతను పెంచటానికి ప్రభుత్వ నిల్వలను ఉపయోగించుకోవటం ముఖ్యమైన మార్గం.

→ వంటనూనెలు, ధాన్యాలు (ప్రధాన, చిరు లేదా తృణధాన్యాలు), పప్పుదినుసులు మొ||వాటిని ఆహార ధాన్యాలుగా పిలుస్తారు.

→ బియ్యం, గోధుమల తెల్లరంగు ఇష్టపడే వలస పాలకులతో (జొన్న, రాగి, సజ్జ మొ|| వాటికి) తృణ ధాన్యాలన్న పేరు వచ్చింది. ప్రస్తుతం వీటిని 'పోషక ధాన్యాలు'గా వ్యవహరిస్తున్నారు.

→ వినియోగదారులు రకరకాల ఆహార పదార్థాలతో సమతుల ఆహారం తీసుకోవాలి.

→ గత రెండు దశాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ లో ఆహార ధాన్యాలు పండించే భూమిని పత్తి వంటి వాణిజ్య పంటలకు మళ్లిస్తున్నారు.

→ భారతదేశంలో సగటున ప్రతి వ్యక్తి రోజుకు 300 గ్రా|| కూరగాయలు, 100 గ్రా||ల పళ్ళు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెపుతున్నారు. అయితే వీటి లభ్యత వరుసగా 180 గ్రా||లు, 58 గ్రా||లు మాత్రమే ఉంది.

→ అదే విధంగా సగటున ప్రతి వ్యక్తి సం||లో 180 గుడ్లు తీసుకోవలసి ఉండగా వీటి లభ్యత 30 మాత్రమే.

→ రోజుకు ప్రతి వ్యక్తి 300 మి.లీ. పాలు తీసుకోవలసి ఉండగా లభ్యత 210 మి.లీ మాత్రమే ఉంది.

→ ఆహారంలో మాంసం సగటున ప్రతి వ్యక్తి సం||రానికి 11 కిలోలు తీసుకోవలసి ఉండగా లభ్యత 3.2 కిలోలు మాత్రమే.

→ ఇతర ఆహార పదార్థాల ఉత్పత్తి చేపట్టటానికి రైతులకు ఉత్పాదకాలు, మార్కెటు అవకాశాల రూపంలో మద్దతు కావాలి.

→ అధునాతన పద్ధతులు, విధానాలు అవలంబించి ఆహార మరియు వాణిజ్య పంటల సాగు చేయటం మరియు వ్యవసాయ అనుబంధ (పాడి పరిశ్రమ, మొ||న) పరిశ్రమలను అభివృద్ధి చేయటంను వ్యవసాయ వైవిధ్యీకరణ అని పిలువవచ్చు.

→ వ్యవసాయ వైవిధ్యీకరణ ఆహారధాన్యాల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందన్న విషయం గుర్తించాలి.

→ తలసరి ఆహార ధాన్యాల లభ్యతలో యూరపు (700 గ్రాములు), అమెరికా (850 గ్రాములు) వంటి దేశాలతో పోలిస్తే భారతదేశంలో తక్కువ.

→ ఆహారధాన్యాల తలసరి లభ్యత తగ్గుతూ ఉండటం భారతదేశం ఆహార భద్రత విషయంలో ఆందోళన కలిగించే విషయం.

→ మనం తినే ఆహారం శరీరంలో జీర్ణమై శక్తిని ఉత్పత్తి చేస్తుంది, శక్తిని కాలరీలలో కొలుస్తారు.

→ రోజుకు పట్టణ ప్రాంతాల్లో 2100 కాలరీలు, గ్రామీణ ప్రాంతాల్లో 2400 కాలరీలు శక్తిని ఇచ్చే ఆహారం తీసుకోవాలి.

→ తీసుకోవలసిన కాలరీల కంటే గ్రామీణ, పట్టణ ప్రాంతాల జాతీయ సగటు తక్కువగా ఉంది.

→ కాలరీల వినియోగం 1983తో పోలిస్తే 2004 నాటికి తగ్గింది.

→ భారతదేశ గ్రామీణ ప్రాంతంలో 80 శాతం ప్రజలు కాలరీల దృష్ట్యా తినవలసిన దానికంటే తక్కువ ఆహారం తింటున్నారు.

→ గ్రామీణ ప్రాంతాల్లోని అత్యంత పేదల కాలరీల వినియోగం అందరికంటే తక్కువగా ఉంది.

→ భారతదేశంలో ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండటానికి ప్రజలకు చౌక ధరల దుకాణాలు ఎంతో ముఖ్యమైనవి.

→ భారతదేశ దక్షిణాది రాష్ట్రాలలో ప్రజాపంపిణీ వ్యవస్థ బాగుందని అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి.

→ అంత్యోదయ కార్డు ఉన్నవాళ్ళకు ప్రతి కుటుంబానికి, నెలకు 35 కిలోల ఆహారధాన్యాలు అందుతాయి.

→ భారత ప్రభుత్వం FCI ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అంటారు.

→ వడ్లు, గోధుమలను FCI అదనపు ఉత్పత్తి ఉన్న రాష్ట్రాలలో ముందుగా ప్రకటించిన ధరల ప్రకారం రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. ఈ ధరను కనీస మద్దతు ధర (Minimum Support Price) అంటారు.

→ ప్రభుత్వ సంస్థ ప్రతి సంవత్సరానికి MSP ప్రకటిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడింట ఒక వంతు ఆహార ధాన్యాలను రైతుల నుంచి కొనుగోలు చేస్తాయి. అవసరమైన ప్రజలకు ఈ ఆహార ధాన్యాలను పంపిణీ చేయటం లేదన్న విమర్శ ప్రభుత్వంపై ఉంది. 2013లో భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం అనే కొత్త చట్టం చేసింది. ఇది ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధతనిచ్చింది.

→ భారతదేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు ఇది వర్తిస్తుంది.

→ ఈ చట్టం ప్రకారం తక్కువ ఆదాయ కుటుంబాలలోని ప్రతి వ్యక్తికి సబ్సిడీ ధరకు 5 కిలోలు, అత్యంత పేదలకు 35 కిలోలు ఇవ్వాలి.

→ కొన్ని సం||రాల పాటు కేంద్ర ప్రభుత్వం బియ్యం, గోధుమ, చిరుధాన్యాలను వరసగా 3, 2, 1 రూపాయలకు అందిస్తుంది.

→ ఈ చట్టం ప్రకారం అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా 75%కి, పట్టణ జనాభాలో 50%B PDS నుంచి ఆహార ధాన్యాలు కొనుగోలు చేసే హక్కు ఉంది.

→ ఈ చట్టం ప్రకారం గర్భిణి. స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, అంగన్‌వాడీకి వచ్చే 1 – 6 సం||రాల పిల్లలకు, బడికి వచ్చే 6-14 సం||రాల పిల్లలకు మధ్యాహ్నం భోజనం పెట్టాలి.

→ పాఠశాలల్లో చదువుతున్న 14 కోట్ల మంది పిల్లలు ఈ రోజు మధ్యాహ్న భోజనం తింటున్నారు.

→ ప్రపంచంలోకెల్లా ఇదే అత్యంత పెద్ద పాఠశాల భోజన పథకం.

→ శరీరం అన్ని విధులను నిర్వహించడానికి – శక్తికి, ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి ఆహారం కావాలి.

→ మనం తినే ఆహారాన్ని పిండి పదార్థాలు (గోధుమలు, బియ్యం, రాగులు, జొన్నలు, నూనెలు, పంచదార మొ||వి) మాంస కృత్తులు (చిక్కుళ్లు, పప్పులు, మాంసం, గుడ్లు మొ||నవి), విటమిన్లు (పళ్లు, ఆకుకూరలు, మొలకలు, ముడిబియ్యం), ఖనిజ లవణాలు (ఆకుకూరలు, రాగులు) మొ|| వాటిగా విభజించారు.

→ ప్రజలు పోషకాహారం తీసుకుంటున్నారో లేదో తెలుసుకోవటానికి వాళ్ళ ఎత్తు, బరువును సూచికగా ఉపయోగించే విధానాన్ని పోషకాహార శాస్త్రజ్ఞులు రూపొందించారు.

→ హైదరాబాదులోని జాతీయ పోషకాహార సంస్థ దేశ వ్యాప్తంగా పలురాష్ట్రాలలో చేసిన పోషకాహార సర్వే భారతదేశంలో పోషకాహార స్థాయి ఆందోళనకరంగా ఉందని వెల్లడి చేస్తోంది.

→ పిల్లల పోషకాహార స్థాయిని పరిశీలించటానికి ఎత్తు, బరువు కొలతలను ఉపయోగిస్తారు.

→ దేశంలోని పలు రాష్ట్రాల్లో సర్వే చేసిన 1-5 సం||రాల వయసున్న 7000 మంది పిల్లల్లో 45% మంది తక్కువ బరువు ఉన్నారు. 1-3 సం||రాల పిల్లలతో పోలిస్తే 3-5 సం||రాల పిల్లల్లో ఇది చాలా ఎక్కువగా ఉంది.

→ గుజరాత్ (58%), మధ్యప్రదేశ్ (56.9%), ఉత్తరప్రదేశ్ (53.2%) వంటి రాష్ట్రాలలో ఇది 50% మించి ఉంది.

→ బరువు చాలా తక్కువగా ఉన్న తీవ్ర పరిస్థితి మొత్తం మీద 16% పిల్లల్లో ఉంది.

→ వయోజనులైన స్త్రీ, పురుషులలో పోషకాహార స్థాయిని శరీర బరువు సూచిక (BMI) తో కొలుస్తారు.

→ BMI = బరువు కిలోలలో మీటర్లలో ఎత్తు వర్గం.

→ జాతీయ పోషకాహార సంస్థ సర్వే ప్రకారం, పురుషులలో తీవ్ర శక్తి లోపం (BMI < 18.5) 35%, అధిక బరువు// ఊబకాయం (BMI > 25) 10%గా ఉంది. 35% మహిళల్లో తీవ్ర శక్తి లోపం ఉండగా, 14% మహిళలలో అధిక బరువు/ఊబకాయం కన్పిస్తుంది.

→ తీవ్ర శక్తి లోపం ఒడిశా, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో అత్యధికంగా ఉంది. ఆ తరువాత కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ లో 33-38% మహిళల్లో తీవ్ర శక్తి లోపం ఉంది.

→ ప్రజా పంపిణీ సామర్థ్యం, ఆహార పంటలను పండించటానికి ప్రాధాన్యత, ప్రజల కొనుగోలు శక్తి వంటి వాటినన్నింటిని ప్రజల ఎత్తు, బరువు వంటి సూచికల ఆధారంగా అంచనా వేయవచ్చు.

→ ఉత్పత్తి : వనరులను వస్తువులుగా మార్చే విధానం ఉత్పత్తి. ఉత్పత్తి అంటే ఒక వస్తువును సృష్టించడం, స్థూలంగా ఉత్పాదకాలను (Inputs) ఉత్పత్తిగా (Output) మార్చే ప్రక్రియ. ఇక్కడ ఉత్పత్తి అనగా ఆహారధాన్యాల దిగుబడి.

→ లభ్యత : అందరికీ సరిపడా ఆహారం ఉందో లేదో తెలియజేయునది లభ్యత. ఆహార ధాన్యాల లభ్యత సగటున ప్రతి వ్యక్తికి, ప్రతిరోజూ లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తిని తెలియజేస్తుంది.

→ అందుబాటు : ఏదైనా వస్తువు కొనడం, తినడం, ఉపయోగించడం మొదలైనవాటికి చేరువలో ఉండటం.

→ పోషకాహారం : శరీరానికి (శరీరం అన్ని విధులను నిర్వహించటానికి, శక్తికి, ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి) అవసరమయిన పోషక పదార్థాలు అన్నీ తగినంత పరిమాణంలో ఉన్న ఆహారాన్ని "పోషకాహారం" అంటారు.

→ బఫర్ నిల్వలు : భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ (Food Corporation of India) ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అంటారు.

→ ఆకలి : తినటానికి సరిపోయేటంత ఆహారం దొరక్క, వాళ్లు తినవలసిన దాని కంటే తక్కువ ఆహారం తినటం ఆకలి. ఈ పరిస్థితినే దీర్ఘకాలికంగా తీవ్ర ఆకలి అంటారు.

→ ప్రజాపంపిణీ వ్యవస్థ (Public Distribution System) : ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులను సబ్సిడీపై సరఫరా చేయటాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ (PDS) అంటారు.

→ కనీస మద్దతు ధర : ఆహార ధాన్యాలను (వరి, గోధుమ, వేరుశెనగ మొ||నవి) ప్రభుత్వం కొనుగోలు చేయు ధర, రైతుల పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు ఈ ధర నిర్ణయిస్తుంది.

→ శరీర బరువు సూచిక (Body Mass Index) : వయోజనులైన స్త్రీ, పురుషులలో పోషకాహార స్థాయిని శరీర బరువు సూచిక తెలియజేస్తుంది. (BMI = బరువు కిలోలలో (మీటర్లలో ఎత్తు వర్గం)

→ జాతీయ ఆహార భద్రత చట్టం : ప్రజలకు ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధతనిచ్చిన చట్టం.

→ వ్యవసాయ వైవిధ్యీకరణ : ఆధునిక పద్ధతులు, విధానాలు అవలంబించి ఆహార మరియు వాణిజ్య పంటలు మరియు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయుట.

# Chapter 12 – సమానత – సుస్థిర అభివృద్ధి

→ అభివృద్ధికి కొలమానంగా తలసరి ఆదాయం, స్థూల జాతీయోత్పత్తి (GDP) ల కంటే మానవ అభివృద్ధి సూచిక (HDI) మెరుగైనది.

→ సమాజంలో అధిక ఆదాయం, సంపద ఉన్నవాళ్ళు భోగభాగ్యాలతో తులతూగగా, అధిక శాతం ప్రజలు కనీస అవసరాలు తీర్చుకొనే స్థితిలో లేరు.

→ పర్యావరణం నాశనం చేయటం వలన సహజవనరులు. అంతరించిపోవడమే కాకుండా వాతావరణం కూడా అతలాకుతలమయిపోతోంది.

→ పొలాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు, కొండలు, లోయలు, మన చుట్టూ ఎన్నో వస్తువులు కనపడతాయి. మనతో సహా అవన్నీ కలసి ఉన్నదే "పర్యావరణం".

→ మనం వాడుతున్న నీళ్ళు, తింటున్న ఆహారం, వేసుకుంటున్న బట్టలు, మనం వాడుతున్న కరెంటు, ఇంధనాలు, ఖనిజాలు, లోహాలు, పెట్రోలు, డీజిలు ఇవన్నీ మనకు ప్రకృతి ప్రసాదించినవే.

→ భూమి, నీరు, ఖనిజాలు, చెట్ల నుంచి వచ్చే ఉత్పత్తులు, పశువులు వంటివి సహజవనరులు.

→ రసాయనిక ఎరువులు, పురుగుమందులను వినియోగించకుండా పంటమార్పిడి, పెంటపోగు ఎరువు వంటి సహజ పద్దతులను ఆచరించి, స్థానిక వనరులను వినియోగించి చేసే వ్యవసాయం "సేంద్రియ వ్యవసాయం".

→ చెట్లను హత్తుకొని (కౌగిలించుకొని) గుత్తేదార్ల గొడ్డళ్ళకు అడ్డుగా నిలిచి 1970లో ఆరంభమైన ఉద్యమం "చిప్కో ఉద్యమం".

→ ఈ భూమి మీద ఎన్నో రకాల మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు ఉన్నాయి. ఇలా రకరకాల జీవులు ఉండడాన్నే "జీవవైవిధ్యం" అంటాం.

→ భారతదేశంలో అతి పెద్ద ఆనకట్ట నర్మదా లోయ అభివృద్ధి పథకం. ఇది ప్రపంచంలోని అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టులలో ఒకటి.

→ స్థూల జాతీయోత్పత్తి దేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులు, సేవల విలువను సూచిస్తుంది.

→ సుస్థిర అభివృద్ధి : భవిష్యత్తు తరాలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చటం.

→ పర్యావరణం : మనచుట్టూ ఉండే చెట్లు, పక్షులు, పురుగులు, నేల, ప్రవహించే నదులు, కొండలు, పర్వతాలు మొదలగునవి.

→ వనరుల మూలం : మానవుడు సుఖజీవనానికి ఉపయోగించే, భూగర్భజలాలు, ఇంధన వవరులు, ఖనిజాలే ముఖ్యం.

→ ప్రజల హక్కులు : ప్రజల జీవనానికి, ఆనందమైన, సుఖవంతమైన బ్రతుకులకు ఆధారమైన రాజ్యాంగం కల్పించినవి.

→ సమానత : ప్రకృతిలో లభించే వనరులు, ప్రభుత్వం అందించే పథకాలు తరతమ భేదాలు లేకుండా ప్రజలందరకూ చేరడం.

→ శుద్ధిచేయు విధి : ఇది చాలా ముఖ్యమైన విధి. కాలుష్యాన్ని పర్యావరణం గ్రహించి ప్రమాదరహితంగా మార్చే శక్తిని, 'శుద్ధిచేయు విధి' అని అంటారు.

## Chapter 13 – ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900–1950 : భాగం-I

→ బ్రిటన్ : పారిశ్రామికంగా అగ్రదేశం.

→ ఎరిక్ హాబ్స్ బామ్ : 20వ శతాబ్దాన్ని "తీవ్ర సంచలనాల యుగం" గా పేర్కొన్నవాడు.

→ ఫాసిజం : ముస్సోలినిచే స్థాపన

→ నాజీయిజం : హిట్లర్ చే ప్రారంభం

→ ఆర్థికమాంద్యం : ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం

→ నాగసాకి, హిరోషిమా : అమెరికా అణుబాంబులకు అతలాకుతలమైన నగరాలు (జపాన్ నగరాలు)

→ కేంద్రరాజ్యాల కూటమి : జర్మనీ, ఇటలీ, జపాన్

→ మిత్రరాజ్యా ల కూటమి : అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా

→ నానాజాతి సమితి : మొదటి ప్రపంచయుద్ధం అనంతరం ఏర్పడ్డ శాంతి సంస్థ

→ ఐక్యరాజ్య సమితి : రెండో ప్రపంచయుద్ధం అనంతరం ఏర్పడ్డ ప్రపంచశాంతి సంస్థ

→ రహస్య ఒప్పందాలు : ఇతర దేశాల సహకారంతో శత్రుదేశాలను ఓడించడానికి ఆయా దేశాలతో చేసుకునే తెరవెనుక ఒప్పందాలు

→ పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం : పరిశ్రమలను స్థాపించి, వస్తువుల ఉత్పత్తిని, సరఫరాను, సేవలను అధికలాభాల ధ్యేయంతో నిర్వహించడం.

→ మైత్రీ ఒప్పందాలు : యుద్ధ వాతావరణాన్ని తగ్గించి, స్నేహపూర్వక సంబంధాలతో అవగాహన కుదుర్చుకోవడం.

→ దురహంకారపూరిత జాతీయతావాదం: నూతనంగా బలీయమైన రాజ్యా లుగా ఎదిగిన దేశాలు తమ ప్రజలలో తీవ్రమైన, దురాక్రమణపూర్వకమైన జాతీయవాదాన్ని ప్రేరేపించడం.

→ సైనికవాదం : భద్రతకు, సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మటమే సైనికవాదం. సైనిక నియంత్రణలో, సైనిక ప్రభుత్వ ఆధీనంలో పరిపాలన కొనసాగింపు, నిర్బంధ సైనిక శిక్షణ.

→ ఫాసిజం : ఫాసియో అనే రోమన్ పదం నుండి ఉద్భవించింది. “కడ్డీల కట్ట” అని అర్థం. ముస్సోలినిచే స్థాపించబడింది.

→ సామ్రాజ్యవాదం : వలసరాజ్య విస్తరణలో ఏర్పడ్డ శత్రుత్వమే సామ్రాజ్యవాదం.

వర్సయిల్స్ సంధి: మొదటి ప్రపంచయుద్ధం అనంతరం ఏర్పడ్డ శాంతి ఒప్పందం.

నాజీలు : హిట్లర్ ప్రారంభించిన నాజీయిజాన్ని అనుసరించేవారు. నేషనల్ సోషలిస్టు పార్టీకి చెందినవారు.

→ మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభం : 1914

→ రష్యా విప్లవం : 1917

→ మొదటి ప్రపంచయుద్ధం ముగింపు : 1918

→ వర్సయిల్స్ ఒప్పందం : 1919

→ పారిస్ శాంతి సదస్సు : 1919

→ ముస్సోలినిచే ఫాసిస్టు పార్టీ స్థాపన : 1919

→ నానాజాతి సమితి ఏర్పాటు : 1919

→ ప్రపంచ ఆర్థికమాంద్యం : 1929-30

→ జర్మనీలో హిట్లర్ ప్రాభవం : 1933

→ రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం : 1939

→ రష్యాపై జర్మనీ దండెత్తడం : 1942

→ రెండవ ప్రపంచయుద్ధం ముగింపు : 1945

→ ఐక్యరాజ్యసమితి ఏర్పాటు : 1945

## Chapter - 14 : ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 : భాగం-II

→ రష్యాలో ప్రణాళికలు : స్టాలిన్

→ రష్యా విప్లవం : బోల్షివిక్

→ రష్యా పాలకులు : జార్

→ రష్యాలో రాజీ ధోరణి అవలంబించేవారు : మెన్షివిక్‌లు

→ రష్యా పార్లమెంట్ : డ్యూమా

→ రష్యన్ విప్లవం : మార్చి విప్లవం

→ రష్యన్ సమాజంలో మార్పు కోరే సంఘాలు : సోవియట్‌లు

→ రష్యన్ మహిళా విప్లవ నాయకురాలు : మార్ఫావాసిలేవా

→ రష్యాలో 3 సం||లలో ఉక్కు కర్మాగారం నెలకొల్పిన ప్రదేశం : మాగ్నిటొగోర్స్క

→ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రోత్సహించటానికి ఏర్పడినది : కొమిటర్న్

→ రష్యన్ విప్లవంలోని ఆదర్శాలను విమర్శించినవాడు : జార్జ్ ఆర్వెల్

→ సోషలిజం : స్వేచ్ఛ, సమానత్వం, ప్రకృతి వనరులు, సామాజిక నియంత్రణలో ఉండాలనే సిద్ధాంతం సోషలిజం.

→ కమ్యూనిజం : ఉత్పత్తి పంపిణీ, వినియోగాలలో కార్మికులను భాగస్వాములను చేస్తూ లాభ, నష్టాలలో కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చే సిద్ధాంతం.

→ విప్లవం : మార్పు, ప్రగతి కొరకు నిరసనలు, ఆందోళనలు చేస్తూ ఉద్యమాలు చేరుకునే అత్యున్నత దశ విప్లవం.

→ అధికార కేంద్రీకరణ : అధికారం కొద్దిమంది చేతులలో కాకుండా అనేకులను భాగస్వామ్మును చేస్తూ చేసే అధికారాల పంపిణీ.

→ బోల్షివిక్ : రష్యా విప్లవాన్ని “బోల్షివిక్” అంటారు. రష్యాలో శాంతిని వెళతొల్పి, సంక్షేమాన్ని అమలుచేసి, లెనిన్ చే స్థాపించబడిన రష్యా కమ్యూనిస్టు పార్టీలో ఒక బృందం.

→ భూముల ఏకీకరణ : భూములు, పరికరాలు, యంత్రాలు, పశువులను ఉమ్మడి సొత్తుగా భావించి చిన్న, పెద్ద రైతుల భూములను కలిపి చేసే ఉమ్మడి వ్యవసాయ విధానం.

→ పునరావాసం : తమ సొంత నివాసాలను, ఆస్తులను ఆక్రమించి, వాటికి బదులుగా వేరే ప్రాంతంలో ఆశ్రయం కల్పించడం.

→ సంస్కరణ – స్వాధీనత : ప్రస్తుతమున్న విధానాలను మార్చుచేసి, తమకు అనుకూలమైన విధంగా అమలుచేసి, తమ అధీనంలో ఉంచుకోవడం.

→ సంక్షేమ రాజ్యం : ప్రజల ఇక్కట్లు, బాధలు తొలిగించి, వారు ఆనందంగా, సంతోషంగా ఉపాధి అవకాశాలతో జీవించేందుకు పథకాలు అమలుచేసి, ప్రజలను సుఖశాంతులతో ఉంచేదాన్ని "సంక్షేమరాజ్యం" అంటాం.

→ సిద్ధాంత బోధన : ఇప్పుడున్న కార్యక్రమాలకు అదనంగా జీవన విధానంలో మార్పు తెచ్చేందుకు, తమ సంఘం/సంస్థ ద్వారా అమలుచేసే కార్యాచరణను వివరించి, ప్రజలలో మార్పు తీసుకురావడం.

→ ప్రచారం : ప్రజా సంక్షేమానికి తదుపరి చేపట్టబోయే పథకాలు లేదా ప్రస్తుతం తాము చేస్తున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి, అవగాహన కలిగించడం.

→ జాతి ఆధిపత్యం : అన్ని దేశాలకంటే తమ దేశమే గొప్పదని, తామే అందరికీ ఆదర్శమని, తామే విశ్వ విజేతలమని తమకు తాము అహంకారంతో మెలిగే విధానం.

→ రష్యాలో సోషలిజంపై చర్చలు : 1850 – 1880

→ రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు : 1898

→ రక్తసిక్త ఆదివారం విప్లవం : 1905

→ మార్చి 2 – జార్ చక్రవర్తి పరారీ
అక్టోబర్ 24 – పెట్రోగ్రాలో బోల్షివిల తిరుగుబాటు : 1917

→ పౌరయుద్ధం : 1918-20

→ కొమ్మిర్న్ ఏర్పాటు : 1919

→ లెనిన్ వారసుడిగా స్టాలిన్ అధికారానికి వచ్చుట, లెనిన్ మరణం : 1924

→ రష్యాలో మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం : 1928

→ భూముల ఏకీకరణ ప్రారంభం : 1929

# Chapter 15 – వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

→ సంప్రదాయ పాలకులు : రాజులు, చక్రవర్తులు.

→ యూరపులో కొత్త భావనలు : జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, సోషలిజం.

→ ప్రాభవ ప్రాంతాలు : చట్టాలు వర్తించక, పన్ను చెల్లించక, సైనిక దళాలను కలిగి ఉండడం.

→ సన్, మిన్, చుయి : జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం.

→ మే నాలుగు ఉద్యమం : వర్సయిల్స్ శాంతి సమావేశం నిర్ణయాలను నిరసిస్తూ బీజింగ్ లో నిరసన ప్రదర్శన (1919 మే 4)

→ ఆడపిల్లల పాదాలు కట్టివెయ్యటం : ఆడపిల్లల పాదాలు పూర్తిగా పెరగకుండా నిరోధించే క్రూరమైన సంప్రదాయం

→ చైనా రెండు సంక్షోభాలు : 1. నేలలు నిస్సారం, అడవుల నరికివేత
2. దోపిడీపూరిత కౌలు, రుణభారం.

→ గ్రామీణ మహిళా సంఘాలు : గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే కమిటీలు.

→ రైతాంగ సైన్యం : భూస్వామ్యాన్ని అంతం చెయ్యడానికి పోరాడే రైతుల సమ్మేళనం.

→ రైతాంగ పాఠశాలలు : రాజకీయ విద్య, అక్షరాస్యతను వ్యాప్తి చేసే రైతుల పాఠశాలలు.

→ నాపాలం : మనుషులకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదకరమైన బాంబు.

→ భూసంస్కరణలు : భూ పంపిణీలో ఉన్న అసమానతలు తొలగించి, భూమిలేని వారికి భూమిని పంచి పెట్టడం.

→ భూస్వామ్యవాదం : భూమి అంతా కొంతమంది వ్యక్తుల అధీనంలో కేంద్రీకరింపబడడం.

→ నూతన ప్రజాస్వామ్యం : భూస్వామ్యవాదానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్ని వర్గాలతో కలిపి ఏర్పడినది.

→ వెట్టి కార్మికులు : తక్కువ వేతనంతో పని చేయించడం గాని, ప్రతిఫలం ఏమీ ఇవ్వకుండా బానిసలుగా గాని పని చేయించడం.

→ రసాయనిక ఆయుధాలు : విషపూరిత మందులు, ఒకేసారి వేలమందిని చంపే అత్యంత విషపూరిత పదార్ధం కలిగిన ఆయుధాలు ఈ బలహీన ప్రజాస్వామ్యం : అవినీతి, మానవహక్కుల ఉల్లంఘన, సైనిక పాలన గల దానిని బలహీన ప్రజాస్వామ్యం అంటాం.

→ ఖండాంతర ఆఫ్రికావాదం : దేశ, తెగ తేడాలు లేకుండా ఆఫ్రికా ప్రజలందరినీ ఏకం చేయడం.

→ 1902 : పెకింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు

→ 1918 : లెనిన్ కొమిటర్న్ ఏర్పాటు

→ 1919 : మే నాలుగు ఉద్యమం (బీజింగ్)

→ 1919 : చైనాలో 5 లక్షల మందితో పారిశ్రామిక కార్మికవర్గం ఏర్పాటు

→ 1921 : చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు

→ 1923 : నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీ ఆవిర్భావం

→ 1931 : వియత్నాం ప్రపంచంలో మూడవ అతి పెద్ద బియ్యం ఎగుమతి

→ 1937 : చైనా పై జపాన్ దండెత్తడం

→ 1940 : జపాన్ వియత్నాం ఆక్రమణ

→ 1945 : అమెరికాకి జపాన్ దాసోహం

→ 1945 : వియత్నాంలో జాతీయవాద కార్మికసంఘం జాతీయ సమ్మె

→ 1949 : చైనా ప్రజల గణతంత్రం ఏర్పాటు

→ 1950 : చైనాలో భూసంస్కరణలు అమలు

→ 1963 : నైజీరియా స్వాతంత్ర్యం

→ 1974 : పారిస్‌లో శాంతి ఒప్పందంపై సంతకాలు

→ 1999 : నైజీరియాలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పాటు

## Chapter 16 – భారతదేశ జాతీయోద్యమం-దేశ విభజన, స్వాతంత్ర్యం: 1939-1947

→ రెండవ ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైనది. ఈ సమయంలో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలిస్తున్నాయి.→ 1935లో బ్రిటిషు భారత ప్రభుత్వ చట్టాన్ని ఆమోదించింది.

→ 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం ఓటువేసే అధికారాన్ని చాలా కొద్దిమందికే ఇచ్చారు. రాష్ట్ర శాసనసభలకు 12%, కేంద్రసభకు 1% ప్రజలకే ఓటు హక్కు లభించింది.

→ 1937లో ఎన్నికలు నిర్వహించినపుడు 8 రాష్ట్రాలలో కాంగ్రెస్, ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

→ అనేకమంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్, ముస్సోలినిని, ఫాసిజాన్ని వ్యతిరేకించారు.

→ రెండవ ప్రపంచయుద్ధ సమయంలో బ్రిటన్ లో "కన్సర్వేటివ్" పార్టీకి చెందిన విన్స్టన్ చర్చిల్ ప్రధానమంత్రిగా ఉన్నాడు.

→ 1937లో జరిగిన ఎన్నికలలో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

→ 1939లో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమైంది.

→ భారతీయులతో సంప్రదించకుండా భారత ప్రజలు యుద్ధంలో ఇంగ్లాండుకు సహాయం చేయాలనే వైస్రాయి ప్రకటనకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వాలు 1939లో రాజీనామా చేశాయి.

→ బ్రిటిష్ 'విభజించి పాలించు' అన్న సిద్ధాంతాన్ని పాటించింది.

→ 'విభజించి పాలించు' సూత్ర ప్రాతిపదికగా ముస్లిం లీగును ప్రోత్సహించి కాంగ్రెస్ ప్రాముఖ్యాన్ని తగ్గించసాగింది.

→ 1906 లో ముస్లింలీగు ఏర్పడింది.

→ 1909 నుంచి ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలను బ్రిటిష్ ఏర్పాటు చేసింది.

→ కులం, వర్గ భేదాలను అధిగమించి హిందువులనందరినీ ఏకం చేయడానికి కృషి చేసినవి, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్‌లు.

→ "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా" అన్న కవిత రాసిన ఉర్దూ కవి "మహ్మద్ ఇక్బాల్" 1930లో వాయవ్య ముస్లిం రాష్ట్ర ఆవశ్యకత గురించి మాట్లాడినాడు.

→ పాకిస్తాన్ లేదా పాకిస్తాన్ (పంజాబ్, ఆఫ్ఘన్, కాశ్మీరు, సింద్, బెలుచిస్తాన్ ఇంగ్లీష్ అక్షరాల నుంచి ఏర్పడింది) అన్న ఆ పేరును పంజాబీ ముస్లిం చౌదరి రెహ్మత్ ఆలి రూపొందించాడు.

→ 1942 లో క్రిప్స్ భారతదేశం వచ్చి, కొన్ని ప్రతిపాదనలు చేసాడు.

→ 1942 ఆగస్టులో "క్విట్ ఇండియా" ఉద్యమాన్ని గాంధీజీ ప్రారంభించారు.

→ సుభాష్ చంద్రబోస్ 1942లో జపానులో భారతీయ సైనికులతో ఒక సైన్యాన్ని తయారుచేశాడు.

→ 1946 ఫిబ్రవరి 16న బొంబాయి రేవులోని రాయల్ నౌకాదళంలోని భారత సైనికులు బ్రిటిష్ అధికారుల ప్రవర్తన పట్ల నిరసనగా నిరాహారదీక్ష చేపట్టారు.

→ హైదరాబాదులో కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంత రైతుల ఉద్యమానికి నాయకత్వం వహించింది.

→ 1946 లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో కేంద్రంలో రిజర్వు చేసిన 30 స్థానాలనూ, రాష్ట్రంలో 442 స్థానాలను ముస్లిం లీగు గెలుచుకుంది.

→ 1946 లో సాధారణ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ ముస్లిమేతర ఓట్లలో 91 శాతంతో విజయం సాధించింది.

→ 1946 మార్చిలో కాబినెట్ మిషన్ భారతదేశం వచ్చింది.

→ ముస్లిం లీగు 1946 ఆగష్టు 16ను ప్రత్యక్ష కార్యాచరణ దినంగా ప్రకటించింది.

→ 1947 ఫిబ్రవరిలో మౌంట్ బాటెన్ వైస్రాయిగా వచ్చాడు.

→ మౌంట్ బాటెన్ ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న పంజాబు, బెలూచిస్తాన్, తూర్పు బెంగాల్ లను పాకిస్తాన్ గా విభజించి, 1947 ఆగష్టు 14న పాకిస్తాన్ కు, భారతదేశానికి ఆగష్టు 15న స్వాతంత్ర్యాన్ని ప్రకటించడం జరిగింది.

→ భారతదేశం ప్రజాస్వామిక లౌకికరాజ్యంగా ఆవిర్భవించింది.

→ దేశ విభజన మూలంగా వలసలు జరిగి 1.5 కోట్ల హిందూ, ముస్లింలు నిర్వాసితులయ్యారు.

→ 1948 జనవరి 30న "నాథూరాం గాడ్సే" గాంధీజీని హత్య చేసినాడు.

→ బ్రిటిష్ ఇండియాలో ఉన్న 550 స్వదేశీ సంస్థానాలను స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో విలీనం చేసే కార్యక్రమానికి "సర్దార్ పటేల్" నాయకత్వం వహించాడు.

→ 1971లో భారత ప్రభుత్వం రాజ భరణాలను, బిరుదులను రద్దు చేసింది.

→ రాజ్య ( డొమీనియన్) ప్రతిపత్తి : జామీనియన్ ప్రతిపత్తి" అనే అంశం 1942లో భారతదేశానికి వచ్చిన "సర్ స్టాఫర్డ్ క్రిప్స్" రాయబారంలోని ముఖ్య అంశం. దీని ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధం ముగియగానే భారతదేశానికి "సార్వభౌమాధికారం కలిగిన రాజ్య ప్రతిపత్తి" ఇస్తామని చెప్పారు. డొమీనియన్ ప్రతిపత్తికి అనుగుణంగా ఒక రాజ్యాంగ నిర్మాణసభ సమావేశమై రాజ్యాంగాన్ని రూపొందిస్తుంది. కాని ఈ రాజ్యాంగాన్ని బ్రిటిష్ అమలుచేస్తుంది. దీని ప్రకారం ఏదైనా రాష్ట్రం కాని, ప్రాంతం కాని, సంస్థానాలు కాని తమకు ఇష్టం అయితే ఇందులో చేరవచ్చు లేదా స్వతంత్ర రాజ్యాలుగా ఉండవచ్చు. ఈ సూచనలు భారతదేశాన్ని ముక్కలుగా విభజిస్తాయని కాంగ్రెస్, ముస్లిం లీగులు భావించి, వీటిని తిరస్కరించినారు.

→ విభజించి పాలించు : శీఘ్రంగా పెరిగిపోతున్న జాతీయోద్యమాన్ని ఎదుర్కోవడానికి, దానిని నిలువరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఈ "విభజించి పాలించు" అనే విధానాన్ని అవలంభించింది. ఈ బ్రిటిష్ విధానాన్ని పాటించి, కాంగ్రెస్ వ్యతిరేక ఉద్యమాలను ప్రోత్సహించింది. హిందూ-ముస్లిం మధ్య మత వైరుధ్యాన్ని పోషించింది. కమ్యూనల్ ఎలక్టరేట్లను ప్రవేశపెట్టడం ద్వారా విద్యావంతులు మరియు సాధారణ ప్రజానీకం మధ్య శత్రుత్వాన్ని పెంచి పోషించారు. అతివాదులకు వ్యతిరేకంగా మితవాదులను ప్రోత్సహించారు. ఇటువంటి విభజించే విధానాలను బ్రిటిష్ వారు పాటించినారు.

→ ప్రత్యేక నియోజకవర్గం : 1906లో ప్రత్యేక ముస్లిం లీగు ఏర్పాటు జరిగింది. బ్రిటిష్ వారు ముస్లింలకు "ప్రత్యేక సదుపాయాలు చేస్తూ ప్రత్యేక ముస్లిం నియోజక వర్గాలను 1909 మింటో మార్లే సంస్కరణలలో" భాగంగా చేశారు. దీని ప్రకారం ముస్లింలు ఎన్నుకోబడి, శాసనసభలలోకి వెళ్ళడానికి అవకాశం కలిగింది.

→ ద్విజాతి సిద్ధాంతం : భారతదేశంలోని ప్రజలందరూ హిందూ, ముస్లిం జాతులుగా విభజింపబడుటను "ద్విజాతి సిద్ధాంతం" అంటారు. హిందువులు ప్రత్యేక జాతి, ముస్లింలు ప్రత్యేక జాతి అని వీరిద్దరి ఆశయాలు వేరని చెప్పడమే ద్విజాతి సిద్ధాంతం.

→ కమ్యూనల్ అవార్డు : దళిత కులాలకు ప్రత్యేక ఎలక్టోరేట్లను ఏర్పాటు చేయుటనే “కమ్యూనల్ అవార్డు” అంటారు. దీని ప్రకారం దళితవర్గాలు స్వయంగా ఎంపిక చేసుకొన్న పేర్ల జాబితా నుంచి కామన్ జాయింట్ నియోజక వర్గాల ద్వారా భర్తీ చేయవలసి ఉంది. రిజర్వ్ చేసిన స్థానాల సంఖ్య దాదాపు రెట్టింపు అయింది.

## Chapter 17 – స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

→ నేపాల్, జపాన్, భారత రాజ్యాంగాలు మూడు కూడా ప్రజాక్షేమాన్ని, వ్యక్తి యొక్క సర్వతోముఖాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చాయని తెలుస్తుంది.

→ నేపాల్ లో 2007లో రాచరికం రద్దు అయింది. రాజ్యాంగాన్ని రూపొందించే ప్రక్రియ 2007లో ప్రారంభమై ఇంతవరకు (2014) కూడా పూర్తి కాలేదు.

→ భారతదేశంలో రాజ్యాంగసభకు 1946లో ఎన్నికలు జరిగినాయి. బ్రిటిష్ రాష్ట్రాల నుండి, సంస్థానాల నుండి సభ్యులను ఎన్నుకొనుట జరిగింది.

→ 1947 ఆగష్టు 14న పాకిస్తాన్ ఏర్పడింది. 1947 ఆగష్టు 15న భారతదేశం ఏర్పడింది. దీనివలన రాజ్యాంగసభ పాకిస్థాన్ రాజ్యాంగసభగా, భారత రాజ్యాంగసభగా విడిపోయింది.

→ ముసాయిదా సంఘం 1947లో డా|| బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడింది.

→ ముసాయిదా సంఘం, రాజ్యాంగాన్ని రూపొందించింది. చివరిగా 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించింది.

→ రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది.

→ ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణాలు, 8 షెడ్యూళ్ళు ఉన్నాయి.

→ ముసాయిదా, రాజ్యాంగంపై ప్రజాస్పందనల కోసం 8 నెలల పాటు రాజ్యాంగాన్ని ప్రజల ముందు ఉంచింది.

→ మన రాజ్యాంగం ప్రకారం మనది పార్లమెంటరీ, సమాఖ్య వ్యవస్థ అని చెప్పవచ్చు.

→ పార్లమెంటరీ విధానంలో నామమాత్ర అధ్యక్షుడు ఉంటాడు. వాస్తవాధికారాలు ప్రధానమంత్రి మరియు అతని మంత్రులు నిర్వర్తిస్తారు.

→ అమెరికా అధ్యక్ష విధానంలో అధ్యక్షుడే సర్వాధికారి. అన్ని అధికారాలను అధ్యక్షుడే నిర్వర్తిస్తాడు. అతని కింద వివిధ శాఖలకు సెక్రటరీలు బాధ్యత వహిస్తారు.

→ భారత అధ్యక్షుడికి మంత్రులకు పార్లమెంటులో మద్దతు ఉన్నంతవరకు మంత్రులను తొలగించే అధికారం లేదు.

→ రాజ్యాంగ రూపాలు రెండు రకాలు — 1) ఏకీకృత రాజ్యాంగం 2) సమాఖ్య విధానం.

→ మనది సమాఖ్య విధానం. దీని ప్రకారం కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలుంటాయి. అవి సర్వసత్తాకమైనవి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన కూడా జరిగింది.

→ మన సమాఖ్య విధానంలో ఏకపౌరసత్వం ఉంది. ఏకీకృత, అత్యున్నత న్యాయస్థానం ఉంది. దేశం మొత్తానికి వర్తించే అఖిల భారత సర్వీసులను కూడా కేంద్రమే నియమిస్తుంది.

→ కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాలను కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలుగా విభజించుట జరిగింది.

→ కొంతమంది రాజ్యాంగాన్ని "1935 భారత చట్టానికి నకలు" అని విమర్శించినారు.

→ షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లను కల్పించినారు.

→ "లౌకిక, సామ్యవాదం" అనే పదాలను 1976లో 42వ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు.

→ ముసాయిదా సంఘం : రాజ్యాంగం జాతి ప్రాణమే కాక ఆ జాతి ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తుంది. రాజ్యాంగ సభ, రాజ్యాంగాన్ని రూపొందించటానికి ముందుగా రాజ్యాంగ ప్రతిని' రూపొందించుట కొరకు ఈ "ముసాయిదా సంఘం" ను 1947, ఆగస్టు 29న డా॥ బి. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.

→ రాజ్యాంగ సభ : రాజ్యాంగ సభ అంటే దేశ రాజ్యాంగం రూపొందించే చర్చా వేదిక. దేశ ప్రాథమిక చట్టాన్ని రూపొందించే వ్యవస్థగా రాజ్యాంగ సభకు ప్రత్యేక హోదా ఉంటుంది.
1) మన దేశ రాజ్యాంగాన్ని నిర్మించుకొనుటకు రాజ్యాంగ సభ, 1946, డిసెంబరు 9న మొదటి సమావేశం జరిపింది.
2) రాజ్యాంగ సభకు 1946 జూలైలో ఎన్నికలు జరిగాయి. 1947 ఆగష్టులో దేశ విభజనతో రాజ్యాంగ సభను కూడా భారత్, పాక్ రాజ్యాంగ సభలుగా విభజించారు.

→ ప్రవేశిక : రాజ్యాంగ మూలతత్వాన్ని సంగ్రహంగా తెల్పే ఈ ప్రవేశిక "ఉపోద్ఘాతం" వంటిది. రాజ్యాంగంలో పొందుపరచిన సిద్ధాంతాలు, భావనలు, రాజ్యాంగ లక్ష్యాలు, ప్రయోజనాలు ఈ ప్రవేశిక ద్వారా తెలుసుకోవచ్చు.

→ ఉభయపద్దు : సమాఖ్య ప్రభుత్వ విధానం యొక్క ముఖ్య లక్షణం "అధికారాల విభజన." రాజ్యాంగం అధికారాలను కేంద్ర, రాష్ట్రాల మధ్యనే కాకుండా 'ఉభయపద్దు' గా విభజించింది. ఈ ఉభయపద్దును "ఉమ్మడి జాబితా" అంటాము. ఇందులో 47 అంశాలుంటాయి. ఈ అంశాల మీద కేంద్రం, రాష్ట్రం రెండూ చట్టాలు చేయవచ్చు. అయితే కేంద్రం చేసే చట్టానికి విరుద్ధంగా రాష్ట్రం చట్టం చేస్తే కేంద్రం చేసిన చట్టమే చెల్లుబాటవుతుంది.

→ ఏకీకృత, సమాఖ్య సిద్ధాంతాలు: 1) ప్రభుత్వంలో ప్రభుత్వాధికారమంతా కేంద్ర ప్రభుత్వానికే ఉంటే అది "ఏకీకృత సిద్ధాంత" మని అంటాం.
2) ప్రభుత్వాధికారాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా పంపిణీ అయితే దానిని "సమాఖ్య సిద్ధాంత"మని అంటాం.

→ పౌరసత్వం : ఆధునిక రాజ్యాలలో రెండు విధాలైన ప్రజలున్నారు. వారు దేశీయులు మరియు విదేశీయులు. "ఏ ప్రజలు దేశంలో పౌర, రాజకీయ హక్కులను అనుభవిస్తుంటారో వారిని ఆ దేశ పౌరులని" అంటారు. విదేశీయులకు మానవతా దృష్ట్యా పౌరహక్కులను మాత్రమే కల్పిస్తారు. కాబట్టి 'పౌరసత్వం' అనే హోదాను రాజ్యం పౌరునికి కల్పించుటచే అతను పౌర, రాజకీయ హక్కులు అనుభవించగలడు. భారతదేశంలో ఏక పౌరసత్వం (భారత పౌరసత్వం ) ఉంది.

→ అధ్యక్ష, పార్లమెంటరీ తరహా వ్యవస్థ :
1) అధ్యక్ష విధానం : ఈ విధానంలో శాసనసభ, కార్యనిర్వాహక వర్గాలు రెండూ స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. కార్యనిర్వాహక వర్గం శాసనసభలో భాగం కాదు. అధ్యక్షుడే ప్రధాన కార్యనిర్వాహణాధికారి. అతడే వాస్తవ అధికారి. అధ్యక్షుడే అన్ని అధికారాలను స్వయంగా కాని, మంత్రుల ద్వారా కాని చెలాయిస్తాడు.

2) పార్లమెంటరీ వ్యవస్థ : ఈ విధానంలో కార్యనిర్వాహక శాఖకు, శాసనశాఖకు సన్నిహిత సంబంధం ఉంటుంది. శాసనశాఖ నుంచే కార్యనిర్వాహక శాఖ ఏర్పడుతుంది. శాసన శాఖకు బాధ్యత వహిస్తుంది. అధ్యక్షుడు నామమాత్రంగా ఉంటాడు. వాస్తవాధికారాలు ప్రధానమంత్రి మరియు ఇతర మంత్రులు నిర్వర్తిస్తారు.

→ సవరణ : చట్టాలను అప్పుడప్పుడు సవరించాల్సిన అవసరం ఏర్పడుతుందని రాజ్యాంగ నిర్మాతలు గుర్తించి, రాజ్యాంగంలోని అధికరణాలను సవరించటానికి అవకాశం కల్పించింది. ఈ సవరణలను పార్లమెంటు 2/3 వంతు మెజారిటీతో ఆమోదించాలి. సవరణలను దేశ అధ్యక్షుడు ఆమోదించాలి.

→ కేంద్ర జాబితా : సమాఖ్య విధానంలో అధికారాలు కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి అధికారాలుగా విభజింపబడినాయి. కేంద్ర జాబితాలో 97 అంశాలున్నాయి. ఈ అంశాలపై కేంద్రమే చట్టాలు చేస్తుంది. అవి దేశానికంతటికి వర్తిస్తాయి.
ఉదా : రక్షణ, రైల్వేలు, తంతి తపాలా వంటివి.

→ రాష్ట్ర జాబితా : రాష్ట్ర జాబితాలో 60 అంశాలున్నాయి. వాటి మీద రాష్ట్ర ప్రభుత్వమే చట్టాలు చేయగలదు.
ఉదా : పోలీసు, ప్రజా ఆరోగ్యం , జైళ్ళు మొదలైనవి.

## Chapter 18 – స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు–1947–1977)

→ రాజకీయాలలో ఒక వ్యక్తి – ఒక ఓటు – ఒకే విలువ అని అంబేద్కర్ అన్నారు.→ మొదటి సాధారణ ఎన్నికలు నిరక్షరాస్యత మూలంగా సవాలుగా నిలిచాయి.

→ రోజువారీ జీవితం నుంచి కొన్ని గుర్తులను ఉపయోగించి మొదటి ఎన్నికలను నిర్వహించారు.

→ 1952, 1957, 1967లలో జరిగిన మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించగా, ఇతర పార్టీలు కాంగ్రెస్ కి సమీపంలోకి కూడా రాలేదు.

→ అనేక రాష్ట్రాలలో వివిధ భాషలు మాట్లాడే ప్రజలు నివసించేవారు. అదే విధంగా ఒకే భాషను మాట్లాడేవారు వివిధ రాష్ట్రాలలో నివసించేవారు.

→ తెలుగు మాట్లాడే ప్రజలు అందరికంటే తీవ్ర ఉద్యమాన్ని చేపట్టారు.

→ బ్రిటిష్ పాలనలో ఆంధ్రమహాసభ క్రియాశీలంగా పనిచేసింది.

→ 1953లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని (SRC) వేశారు. దీనిలో ఫజల్ ఆలి, కె.ఎం. పణిక్కర్, హృదయనాథ్ కుంజులు సభ్యులుగా ఉన్నారు.

→ 1956లో పార్లమెంటు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదించబడింది.

→ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భూసంస్కరణలను అమలు చేశారు. కానీ ఇవి దేశమంతా మనస్ఫూర్తిగా అమలు జరగలేదు.

→ ప్రణాళికాబద్ధ అభివృద్ధి ద్వారా కులం, మతం, ప్రాంతం వంటి విభజన ధోరణులు తగ్గి భారతదేశం బలమైన, ఆధునిక దేశంగా ఎదుగుతుందని నెహ్రూ ఆశించాడు.

→ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రచ్ఛన్న యుద్ధం మొదలై ప్రపంచమంతా రష్యా కూటమి (USSR) లేదా అమెరికా (USA) గా విడిపోయింది.

→ భారతదేశం, ఇండోనేషియా, ఈజిప్టు, యుగోస్లేవియా మొదలైన దేశాలు కలసి 'అలీన విధానాన్ని నిర్మించారు.

→ పంచశీల సూత్రాలను నెహ్రూ రూపొందించాడు.

→ 1962 లో చైనాతో, 1965 లో పాకిస్థాన్, 1971లో మళ్ళీ పాకిస్థాన్‌తో భారతదేశం యుద్ధం చేయవలసి వచ్చింది.

→ 1964 లో నెహ్రూ చనిపోయిన తరువాత లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రి అయ్యాడు. 1965 లో శాస్త్రి అకాల మరణం తరువాత ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యింది.

→ తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమం తీవ్రంగా పరిణమించినపుడు శాస్త్రి గారు ఉద్యమాన్ని శాంతి పరచటానికి అనేక మినహాయింపులు ప్రకటించారు.

→ 1967లో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోగా వివిధ ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వచ్చాయి.

→ ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం ప్రారంభమయ్యింది.

→ భారతదేశంలో జమ్మూ-కాశ్మీరు ప్రత్యేక ప్రతిపత్తి ఉంది.

→ భారత్ 1971లో బంగ్లాదేశ్ కు సహకరిస్తూ పాక్ తో యుద్ధం చేసింది. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సంపాదించుకుంది.

→ "గరీబీ హటావో" అనే నినాదంతో ఇందిరాగాంధీ 1971 సార్వత్రిక ఎన్నికలలో రికార్డుస్థాయిలో విజయం సాధించింది. ప్రతిపక్షమే లేకుండా పోయింది.

→ ఇందిరాగాంధీ అనేక ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేసింది. రాజ భరణాలను రద్దు చేసింది. చమురు ధరలు, ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఆహార కొరత, నిరుద్యోగం వంటి సమస్యలను ఎదుర్కొంది.

→ జయప్రకాశ్ నారాయణ్ ఆధ్వర్యంలో అనేక ప్రతిపక్షాలు ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ఉద్యమించాయి.

→ ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి అనేక సమస్యలను ఎదుర్కొన్నది.

→ రాజ్యాంగానికి 42 వ సవరణ చేయుట జరిగింది.

→ మనం స్థిరమైన ప్రజాస్వామ్యాన్ని సాధించామని చెప్పవచ్చు. అయితే ఇప్పటికీ కుల వివక్ష, లింగ వివక్ష కొనసాగుతున్నాయి.

→ రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ కంటే ముందు ప్రత్యేక తెలుగురాష్ట్రం కోరుతూ 58 రోజులు నిరాహారదీక్ష చేసిన పొట్టి శ్రీరాములు 1952 అక్టోబరులో చనిపోవడంతో 1953 ఆగస్టులో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘాన్ని (ఎస్.ఆర్.సి) వేశారు. దీనిలో ఫజల్ ఆలి, కె.ఎం. పణిక్కర్, హృదయనాథ్ కుంజులు సభ్యులుగా ఉన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును సిఫారసు చేసింది. ఈ సంఘ సిఫారసుల మేరకు భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ జరిగింది.

→ ఒక పార్టీ ఆధిపత్యం : స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1952, 1957, 1962లలో జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ అఖండ విజయాలు సాధించింది. 70% పైగా స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ విభిన్న దృక్పథాలు, ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఇతర పార్టీలు ఉన్నాయి. ఎన్నికలలో పోటీ చేశాయి. కానీ కాంగ్రెస్ ని సవాలు చేయగలిగే సంఖ్యలో స్థానాలను గెలుచుకోలేక పోవడంతో ఒక పార్టీ ఆధిపత్యం ఏర్పడింది.

→ అత్యవసర పరిస్థితి :
అత్యవసర పరిస్థితులు మూడు రకాలు :

1. జాతీయ అత్యవసర పరిస్థితి
2. రాష్ట్రస్థాయిలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు విధించే రాష్ట్రపతి పాలన
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి

అత్యవసర పరిస్థితి ప్రభావం :

1. ప్రాథమిక హక్కులను నిలిపివేయవచ్చు.
2. కేంద్ర కార్యనిర్వాహక వర్గం సలహామేరకు రాష్ట్ర కార్యనిర్వాహక వర్గం పాలనను కొనసాగించవలసి ఉంటుంది. పార్లమెంటు రాష్ట్ర జాబితాలోని అంశంపై అయినా శాసనం చేయవచ్చు. ఎటువంటి మార్పులనైనా రాష్ట్రపతి చేయవచ్చు.

→ ప్రాంతీయ ఉద్యమాలు : ఇందిరాగాంధీ పరిపాలన కాలంలో దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ భావాలు తిరిగి ఊపందుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక తెలంగాణ కొరకు ఉద్యమాలు చేయసాగారు. 1969 డిసెంబరులో అసోంలోని ఖాసి, జైంతియా, గారో గిరిజన ప్రాంతాలలో ఉద్యమ ఫలితంగా మేఘాలయ ఏర్పడింది. 1966లలో ఉమ్మడి రాజధాని అయిన చండీఘర్ తమకు ఇమ్మని పంజాబ్ కోరింది. మహారాష్ట్రలోని బొంబాయి మహారాష్ట్ర వాసులకే చెందాలని శివసేన ఉద్యమం ప్రారంభించింది. కాశ్మీరు, నాగాలాండులలో కూడా ఉద్యమాలు జరిగాయి.

→ జాతీయీకరణ : సామాజిక, ఆర్థిక మార్పు సాధించాలన్న లక్ష్యంతో అనేక ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేస్తూ ఇందిరాగాంధీ ప్రకటన చేసింది. దీని మూలంగా సామాన్య ప్రజలందరూ ఈ || బ్యాంకుల సేవలను ఉపయోగించుకోవచ్చు.

## Chapter 19 – రాజకీయ ధోరణుల ఆవిర్భావం : 1977-2000

→ 1975-86 మధ్య కాలం భారతదేశ ప్రజాస్వామ్యానికి పరీక్షాకాలం వంటిది.

→ 1975-85 మధ్య కాలం భారతదేశం ఏకపార్టీ ప్రజాస్వామ్యంలోకి జారిపోకుండా సమర్థవంతంగా నివారించింది.

→ 1975-85 మధ్య కాలంలో పర్యావరణ ఉద్యమం, స్త్రీవాద ఉద్యమం, పౌరహక్కుల ఉద్యమం, సాహిత్య ఉద్యమం వంటి ఉద్యమాలు మొదలై సామాజిక మార్పునకు బలమైన చోదకశక్తులుగా మారాయి.

→ భారతదేశంలో అత్యవసర పరిస్థితికి ముగింపు పలికిన ఎన్నికలు 1977 సాధారణ ఎన్నికలు.

→ 1977 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ కి వ్యతిరేకంగా అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కలిసి పోటీచేయాలని నిర్ణయించాయి.

→ కాంగ్రెస్ (ఓ), స్వతంత్ర పార్టీ, భారతీయ జనసంఘ్, భారతీయ లోక్ దళ్, సోషలిస్టు పార్టీలు విలీనమై జనతాపార్టీగా ఏర్పడాలని నిర్ణయించాయి.

→ కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలు అన్నీ ఒక తాటి కిందకు వచ్చి ఎన్నికలలో పోటీ చేయటంలో జయప్రకాష్ నారాయణ్, ఆచార్య జె.బి. కృపలాని వంటి సీనియర్ నాయకులు ముఖ్యపాత్ర పోషించారు.

→ మొదటిసారి జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవిచూసిన ఎన్నికలు 1977 సాధారణ ఎన్నికలు.

→ 1977 సాధారణ ఎన్నికలలో గెలిచిన జనతాపార్టీ 9 రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను తొలగించింది.

→ 1977 సాధారణ ఎన్నికల తరువాత అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలలో జనతాపార్టీ, పశ్చిమ బెంగాల్ లో సిపిఐ(ఎం), తమిళనాడులో డి.ఎం.కె. గెలిచింది.

→ ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛని పునరుద్ధరిస్తామన్న వాగ్దానంతో జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది.

→ జనతాపార్టీ తరపున భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టింది మొరార్జీ దేశాయి.

→ 1980లో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది.

→ భారతీయ రైతులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్న సోషలిస్టులతో ఏర్పడిన పార్టీ – భారతీయ లోక్ దళ్.

→ ఇందిరాగాంధీ విధానాలను వ్యతిరేకించి కాంగ్రెస్లోని సంప్రదాయవాద వర్గం ఏర్పరచిన పార్టీ – కాంగ్రెస్ (ఓ).

→ పెను భూసంస్కరణలకు, కార్మిక సంఘాలు, సోషలిస్టు విధానాలకు కృషిచేస్తున్న పార్టీ సి.పి.ఐ (ఎం).

→ తమిళనాడులో ఉన్న పార్టీ – ద్రవిడ మున్నేట్ర కజగం (డి.ఎం.కె).

→ హిందూ జాతీయతావాద పార్టీ – జనసంఘ్.

→ సిక్కుల కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న పార్టీ – శిరోమణి అకాలీ దళ్.

→ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించటానికి ఉపయోగించే ఆర్టికల్ – 356.

→ ఎన్.టి. రామారావు 1982లో తన 60వ పుట్టినరోజునాడు తెలుగుదేశం పార్టీ (తె.దే.పా) ని స్థాపించారు.

→ పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, మద్యపాన నిషేధం వంటి పేదల సంక్షేమ పథకాలను ఎన్.టి. రామారావు ప్రకటించారు.

→ రాజకీయ అస్థిరత, బయటివారి రాకతో తమ సంఖ్య తగ్గుతుందనీ భయం కారణంగా, అస్సోం ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి 1970 లో సామాజిక ఉద్యమంగా మారింది.

→ 1984లో రాజీవ్ గాంధీ చొరవతో కేంద్రప్రభుత్వం అఖిల అసోం విద్యార్థి సంఘం ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు.

→ బెంగాలీలు, అస్సోమీయుల మధ్య మొదలైన సమస్య ఒక సున్నిత అంశంగా తయారై, సంక్లిష్ట అంతర్గత జాతిఘర్షణలకు దారితీసింది.

→ కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఉండగా 1978లో అకాలీ దళ్ కొన్ని తీర్మానాలు చేసి వాటిని అమలు చెయ్యాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

→ 1984లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యకు గురయ్యింది.

→ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకి ఎస్.ఎ.డి నాయకుడైన సంత్ లాంగోవాల్ కి మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

→ 1986 ఏప్రిల్ లో అకల్ తఖ్ వద్ద సమావేశంలో ఖలిస్తాను స్వతంత్ర దేశంగా ప్రకటించారు.

→ 1984లో రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ అంతకుముందెన్నడు లేనంతగా ఎన్నికలలో ఘనవిజయం సాధించింది.

→ రాజీవ్ గాంధీ భారతదేశంలో 'టెలికం విప్లవం'ను ఆరంభించారు.

→ భర్త నుంచి విడాకులు పొందిన షా బానో అన్న మహిళ వేసిన కేసులో 1985లో సుప్రీంకోర్టు ఆమె మాజీ భర్త ఆమెకు భరణం చెల్లించాలని తీర్పు ఇచ్చింది.

→ రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం ఏమనగా అది రాముని జన్మస్థలం అని, అంతకు ముందు అక్కడ ఉన్న గుడిని పడగొట్టి మసీదు కట్టారని హిందువులు భావించగా, అది నిజం కాదని, అది తమ ప్రార్థనాస్థలమని ముస్లిములు పేర్కొంటున్నారు.

→ ఉత్తరప్రదేశ్, హర్యానాలోని రైతులు మహేంద్రసింగ్ తికాయత్ నేతృత్వంలోనూ, మహారాష్ట్రలోని రైతులు శరద్ జోషీ నాయకత్వంలోనూ పోరాడసాగారు.

→ 1989లో జరిగిన ఎన్నికలలో 'కాంగ్రెసేతర రాజకీయ శక్తులకు పరిపాలన, రాజకీయ రంగాలలో అవినీతి ప్రధాన ప్రచార అంశం.

→ 1989లో వి.పి.సింగ్ నేతృత్వంలో జనతాదళ్ తో మొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.

→ 1977లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఎన్నికలలో సి.పి.ఎం.కి చెందిన జ్యోతిబసు గెలిచి వామపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఆపరేషన్ బర్గా అనగా కౌలుదార్లను భూస్వాములు బలవంతంగా 'తొలగించటానికి వీలు లేకుండా పోవడం.

→ మండల్ కమిషన్ నివేదికను అనుసరించి, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు కల్పించింది వి.పి.సింగ్ ప్రభుత్వం.

→ స్థానిక స్వపరిపాలనకు రాజ్యాంగ గుర్తింపునిస్తూ 1992వ సంవత్సరంలో పి.వి. నరసింహారావు నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది.

→ 73వ రాజ్యాంగ సవరణతో గ్రామస్థాయిలో, 74వ రాజ్యాంగ సవరణతో పట్టణ మరియు నగరాల స్థాయిలో ప్రభుత్వాలను సార్వత్రిక వయోజన ఓటింగ్ ద్వారా మొట్టమొదటిసారి ఎన్నుకున్నారు.

→ బి.జె.పి నాయకుడైన ఎల్.కె. అద్వానీ 1990లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర చేపట్టాడు.

→ 1991లో వి.పి.సింగ్ ప్రభుత్వం పడిపోయినప్పుడు భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉంది.

→ 1992లో పి.వి. నరసింహారావు నేతృత్వంలో కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.

→ ప్రాంతీయ ఆకాంక్షలు : ప్రాంతాలకు సంబంధించిన కోరికలు, స్వయం ప్రతిపత్తితో ప్రాంతీయ ప్రయోజనాలు కాపాడుకోవడం, స్థానిక ప్రయోజనాలకు చెందిన కోరికలు.

→ సంకీర్ణ ప్రభుత్వాలు : 2 లేదా అంతకు మించి జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలు ఒక సమూహంగా ఏర్పడి, ఏర్పాటుచేసిన ప్రభుత్వాలు.

→ మతతత్వ వాదం : తమ మతమే గొప్పది అని నమ్మే భావన. తమ మత అస్తిత్వం ఆధారంగా దేశాన్ని నిర్మించాలనే భావన. అన్ని మతాలకు తమ మతమే మార్గదర్శకం అనే భావన.

→ అధిక సంఖ్యాక వర్గం : అత్యధిక సంఖ్యలో ఉన్న ఒకే వర్గానికి చెందిన ప్రజలు; ఒకే మతం, ఆచారాలు, సంప్రదాయాలు పాటిస్తున్న ప్రజలు ఎక్కువగా ఉండటం.

→ అల్ప సంఖ్యాక వర్గం : తక్కువ సంఖ్యలో ఒకే వర్గానికి చెందిన ప్రజలు; ఒకే మతం, ఆచారాలు, సంప్రదాయాలు పాటిస్తున్న ప్రజలు తక్కువగా ఉండటం.

→ అత్యవసర పరిస్థితి : సాధారణ పాలనలో వైఫల్యం చెందినప్పుడు విధించే పరిస్థితి.

→ ఏకపార్టీ ప్రజాస్వామ్యం : ప్రజలు ఎల్లప్పుడు ఒకే పార్టీకి అధికారాన్ని అప్పగించటం.

→ సోషలిస్టులు : సమాజంలోని పౌరులందరు సమానమేనని, పేద, ధనికవర్గాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు ఉండరాదని తెలియజేసేవారు.

→ హిందూ జాతీయవాదులు : హిందూ జాతీయతను పరిరక్షించాలి అని భావించేవారు.

→ కమ్యూనిస్టులు : శ్రమ చేసేవానికే శ్రమ యొక్క ఫలితం అందాలి అని భావించేవారు

→ బి.ఎల్.డి. : భారతీయ లోకదళ్

→ ఈ సి.పి.ఐ (ఎం) : భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

→ డి.ఎం.కె : ద్రవిడ మున్నేట్ర కజగం

→ ఎస్.ఎ.డి : శిరోమణి అకాలీ దళ్

→ ఎ.ఎ.ఎయు : అఖిల అస్సోం విద్యార్థి సంఘం

→ ఎ.జి.పి : అస్సోం గణపరిషత్

→ రాష్ట్రపతి పాలన : రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాన్ని పాలించలేకపోతోందని గవర్నర్ అభిప్రాయపడితే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి సలహాతో రాష్ట్రపతి తొలగించి పాలనా బాధ్యతను చేపట్టమని గవర్నర్‌ను కోరి పరిపాలన సాగించడం.

→ అంతర్గత వలస ప్రాంతం : ఒక ప్రాంతం వారు మరొక ప్రాంతంపై అధికారాన్ని చెలాయించటం. ఉదా : బెంగాల్ ప్రాంతం వారు. అసోం ప్రాంతంపై అధికారాన్ని చెలాయించుట.

→ టెలికం విప్లవం : ఉపగ్రహ సాంకేతిక విజ్ఞానంతో దేశంలో టెలిఫోనిక్ నెట్వర్క్ వేగంగా విస్తరించడం.

→ విధాన పక్షపాతం : ప్రభుత్వం తీసుకునే కొన్ని విధానాల వల్ల కొద్దిమంది ప్రజలకు మేలు జరిగి, మిగతా వారికి ఏ విధమైన మేలు జరగకపోగా, ఒక్కోసారి కీడు జరిగే పరిస్థితి.

→ వామపక్ష పార్టీలు : బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయ అంశాలను అత్యధికంగా అమలుచేయాలనే ప్రధాన ఉద్దేశం గల పార్టీలు.

→ ఆపరేషన్ బర్గా : కౌలుదార్లను భూస్వాములు బలవంతంగా తొలగించటానికి వీలులేకుండా చేసిన చర్య.

→ మండల్ కమిషన్ : సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్ కల్పించాలని నివేదించిన కమిటీ.

→ లౌకికరాజ్యం : రాజ్యపాలన నిర్వహణలో మతం ప్రమేయం లేకుండుట.

→ సరళీకృత ఆర్థిక విధానం : ప్రభుత్వ ఖర్చును తగ్గించుకొని, విదేశీ సరకులపై పరిమితులను తగ్గించి, ప్రైవేటు రంగానికి ప్రాధాన్యత ఇవ్వటం.

→ బహుళ పార్టీ వ్యవస్థ : రెండు లేదా అంతకన్నా ఎక్కువ పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే వ్యవస్థ.

→ ప్రజాస్వామ్యం : ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వ వ్యవస్థ ఉండడం.

→ దేశ ఐక్యత : దేశంలోని ప్రజలందరూ కలసిమెలసి జీవించడం.

→ పర్యావరణ ఉద్యమం : పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి జరిపే ఉద్యమం.

→ స్త్రీవాద ఉద్యమం : స్త్రీలకు అన్ని విషయాలలో సమాన హోదా కోసం పోరాడడం.

→ పౌరహక్కుల ఉద్యమం : ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించుట కొరకు జరిగేది.

→ సాహిత్య ఉద్యమం : మంచి రచనలతో ప్రజలను ముందుకు నడిపించడం.

→ రామ జన్మభూమి – బాబ్రీ మసీదు వివాదం : అది రాముని జన్మస్థలం అని, అంతకు ముందు అక్కడ ఉన్న గుడిని పడగొట్టి మసీదు కట్టారని హిందువుల వాదన కాగా, అది నిజం కాదని, ఇది తమ ప్రార్థనా స్థలమని ముస్లింల వాదన.

→ వామపక్ష ప్రభుత్వం : అణగారిన వర్గాలకు ప్రభుత్వాధికారం సంక్రమించాలనే ప్రభుత్వం.

# Chapter 20 – ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

→ రెండవ ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచం రెండు శిబిరాలుగా విడిపోయింది.
1) యుఎస్ఎస్ఆర్ కూటమి (కమ్యూనిస్ట్ వర్గం).
2) అమెరికా కూటమి (పెట్టుబడిదారి వర్గం).

→ రెండవ ప్రపంచయుద్ధం మూలంగా అమెరికా శక్తిమంతమైన దేశంగా ఆవిర్భవించిందని అమెరికా అధ్యక్షుడు "హారీట్రూమన్" అన్నాడు.

→ రెండవ ప్రపంచయుద్ధ వినాశనం, ఒక అంతర్జాతీయ శాంతి సంస్థ స్థాపనకు మూలమైంది.

→ ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతి స్థాపన కొరకు 1945లో ఏర్పడింది.

→ రెండవ ప్రపంచయుద్ధం తరువాత అనేక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి.

→ ఐక్యరాజ్యసమితిలో శాశ్వత దేశాలైన చైనా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, అమెరికాలకు 'వీటో' అధికారం ఉంది.

→ రెండవ ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచం రెండు కూటాలుగా విడిపోయింది (అమెరికా-రష్యా). ఈ రెండు దేశాలు మధ్య చాలాకాలం ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది.

→ ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగా అమెరికా, రష్యాలు ఆయుధాలను సమకూర్చుకున్నారు. పరోక్ష యుద్ధాలు చేశారు. ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపించారు. సైనిక ఒప్పందాలు చేసుకున్నారు.
ఉదా : నాటో, వార్సా..

→ ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ప్రపంచం అణ్వాయుధ యుద్ధ విధ్వంస నీడలో బితుకు బితుకుమంటూ ఉంది.

→ ప్రచ్ఛన్న యుద్ధ నేపథ్యంలో భారతదేశం ఈ రెండు అగ్రరాజ్య కూటాలలో చేరకుండా ప్రత్యేకంగా అలీనోద్యమాన్ని రూపొందించుకున్నది.

→ 1964లో జోర్డాన్లో పాలస్తీనా విముక్తి సంఘం PLO ఆవిర్భవించింది.

→ ప్రచ్ఛన్న యుద్ధం ముగింపుగా యుఎస్ఎస్ఆర్ 1991లో రద్దు అయి, ప్రపంచం ఏకధృవ ప్రపంచంగా మారిపోయింది.

→ భారతదేశం పొరుగున ఉన్న దేశాల పట్ల 'పెద్దన్న' పాత్ర వహిస్తుందని చిన్న దేశాల ఆరోపణ.

→ సైనిక ఒప్పందాలు : రెండవ ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచం, యుఎస్ఎస్ఆర్ (రష్యా) మరియు అమెరికా శిబిరాలుగా విడిపోయింది. ఈ రెండు వర్గాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఏర్పడింది. ఈ ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో రష్యా, అమెరికా వర్గాలు అనేక సైనిక ఒప్పందాలు చేసుకొని, చాలా దేశాలను వారి వారి కూటములలో చేర్చుకున్నారు.
ఉదా : నాటో (NATO), వార్సా (WARSA).

→ పరోక్ష యుద్ధం : ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా, రష్యాలు ప్రత్యక్ష యుద్ధాలు చేసుకోలేదు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న దేశాలలో రెండు విరోధ బృందాలకు ఈ రెండు శిబిరాలలో చేరాక శిబిరం మద్దతు ఇవ్వసాగింది. దీంతో ఆయా యుద్ధాలలో ఈ రెండు శిబిరాలు పరోక్ష యుద్ధాలు చేస్తున్నాయి.

→ ఆయుధ పోటీ : ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, ఆయుధ పరిశోధనల పైనా, ఖండాంతర క్షిపణులు, విధ్వంసకర అణ్వాయుధాల నిల్వల పైనా అమెరికా, రష్యాలు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశాయి. ఈ రెండు దేశాలలో ఒక్కొక్క దాని దగ్గర ప్రపంచాన్ని పలుమార్లు మట్టుపెట్టగల అణ్వాయుధాలు ఉన్నాయి.

→ ఏకధృవ ప్రపంచం : ప్రచ్ఛన్న యుద్ధానికి ముగింపుగా 1991లో, యుఎస్ఎస్ఆర్ అధ్యక్షుడు మిహాయిల్ గోర్బచేవ్ యుఎస్ఎస్ఆర్‌ను రద్దుపరచినాడు. అందులోని రాజ్యాలు స్వతంత్ర దేశాలు అయ్యాయి. యుఎస్ఎస్ఆర్ కుప్పకూలటంతో ప్రపంచ రాజకీయాలలో కొత్త యుగం ఆరంభమయ్యింది. అది ఏక ధృవ ప్రపంచంగా మారింది.

→ ద్విధృవ ప్రపంచం : రెండవ ప్రపంచయుద్ధం తరువాత రెండు ప్రధాన సైద్ధాంతిక రాజకీయ శిబిరాలు ఏర్పడ్డాయి. యుఎస్ఎస్ఆర్ నేతృత్వంలో కమ్యూనిస్టు శిబిరం, అమెరికా నేతృత్వంలో ప్రజాస్వామిక – పెట్టుబడిదారి శిబిరం. ఈ రెండు శిబిరాలు ప్రపంచంలోని దేశాలను వారి వారి శిబిరాలలో చేర్చుకొనుటకు అనేక ప్రయత్నాలు చేశాయి. చివరికి ప్రపంచమంతా రెండు ధృవాలుగా విడిపోయింది.

→ వలసపాలిత దేశాల విముక్తి : సామ్రాజ్య కాంక్షతో బలమైన దేశాలు వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల మీద ఆధిపత్యం చెలాయించాయి. ఈ దేశాలలోని ప్రజలు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి ఈ ఆధిపత్య దేశాల నుండి స్వాతంత్ర్యం సంపాదించుటనే వలసపాలిత దేశాల విముక్తి అంటారు.

→ వీటో : ఐక్యరాజ్య సమితిలోని భద్రతా సమితిలో శాశ్వత సభ్యులైన చైనా, ఫ్రాన్స్, బ్రిటన్, యుఎస్ఎస్ఆర్ (ఇప్పుడు రష్యా), అమెరికాలకు వీటో పవర్ ఉంది. అంటే ఐక్యరాజ్య సమితి తీర్మానాలను తిరస్కరించే అధికారాన్నే వీటో అధికారం అంటారు.

→ జాతి వైరుధ్యాలు : శ్రీలంకలో ప్రధానంగా రెండు జాతుల ప్రజలున్నారు.

1. సింహళం మాట్లాడే ప్రజలు
2. తమిళం మాట్లాడే ప్రజలు. ఈ రెండు వర్గాల మధ్య అపనమ్మకం కారణంగా ఘర్షణలు తీవ్రమయ్యాయి. ఈ రెండు వర్గాల మధ్య వైరుధ్యాలనే జాతి వైరుధ్యాలని అంటారు.

→ పంచశీల : శాంతి, అహింస, సహజీవనం అనేవి మన విదేశాంగ నీతి సూత్రాలు. 1954లో టిబెట్టు విషయమై భారతదేశం, చైనాలు చేసుకొన్న ఒడంబడికలో శాంతియుత సహజీవన సూత్రం వివరించబడింది. దీన్నే పంచశీల అంటారు. ఇవి ఐదు సూత్రాలు.

1. ఒకరి సర్వసత్తాకతని, భౌగోళిక సమగ్రతను మరొకరు గౌరవించటం.
2. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవటం.
3. దాడులకు దిగకపోవటం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవటం.
4. అంతర్జాతీయ సంబంధాలలో పరస్పర గౌరవం, సహకారాల కోసం కృషి చేయటం.
5. శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహించటం.

శాంతి : యుద్ధాలు, యుద్ధభయం లేని ప్రపంచంలో శాంతి ఉంటుంది.

## Chapter 21 – సమకాలీన సామాజిక ఉద్యమాలు

→ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత చాలా దేశాలలోని కొంతమంది ప్రజలు సమాన హక్కులకు నోచుకోని వారు , ఉన్నారు. వీరు తమ హక్కులు కోరుతూ ముందుకు రావడంతో అనేక దేశాలలో ఉద్యమాలు ఆవిర్భవించాయి.

→ 1960 ప్రాంతంలో అమెరికాలోని నల్లవారు పౌరహక్కుల కొరకు డా॥ మార్టిన్ లూథర్ కింగ్ ఆధ్వర్యంలో ఉద్యమం జరిపినారు.

→ చాలా కాలం పోరాటం తరువాత అమెరికా ఈ జాతి వివక్షతను రద్దు చేస్తూ పౌరహక్కుల చట్టాలు చేసింది. ఇప్పుడు నల్లవారికి తెల్లవారితో సమాన హక్కులు ఉన్నాయి.

→ USSR లోని ప్రజలు సోషలిస్ట్ ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ స్వేచ్ఛను కోరుతూ మానవహక్కుల ఉద్యమం లేవదీశారు. తూర్పు యూరపులోని చాలా ప్రాంతాలలో ఇటువంటి ఉద్యమాలు చేయుట జరిగింది.

→ USSR అధ్యక్షుడు 'గోర్బచేవ్' ప్రజలకు మరింత స్వేచ్ఛను కల్పిస్తూ 'గ్లాస్ నోస్త్' అనే సంస్కరణలను చేసినారు.

→ 1970 – 1980 ల మధ్య యుద్ధాలకు, అణ్వాయుధాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి.

→ అమెరికా 1945 ఆగస్టులో జపాన్లోని హిరోషిమా, నాగసాకి లపై అణుబాంబులు వేసింది. దీని మూలంగా జరిగిన దారుణాన్ని ప్రపంచం అంతా చూసింది. అయినప్పటికి అమెరికా, USSR, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు ఆయుధాలను పెంచుకుంటూనే పోయారు.

→ అమెరికా వియత్నాంతో చేస్తున్న యుద్ధాన్ని అమెరికా సైనికులు నిరసించినారు. సైన్యంలో చేరే వయసున్న యువకులు "మేము సైన్యంలోకి వెళ్లం" అని వ్యతిరేకించారు. వియత్నాం ప్రజలు ఉద్యమాలు చేశారు. అమెరికా చివరకు 1975లో వియత్నాంతో యుద్ధాన్ని విరమించింది.

→ అణ్వాయుధ పోటీ మూలంగా ప్రపంచమంతా యుద్ధభీతితో వణికిపోయింది. అమెరికా, USSR ల మీద ఆయుధ నియంత్రణ కొరకు ఒత్తిడి పెరిగింది.

→ ప్రచ్ఛన్న యుద్ధానికి ముగింపుగా 1991లో START ఒప్పందం చేసుకుని ఆయుధాలను నియంత్రించారు.

→ 1991లో USSR రద్దు అయ్యి రష్యా ఆవిర్భవించింది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిపోయింది.

→ USSR లోని చెర్నోబిల్ లో అణుకర్మాగారంలో జరిగిన ప్రమాదం మూలంగా చాలా ప్రాంతాలు కాలుష్యానికి గురి అయ్యాయి.

→ 1990 నుంచి 'ప్రపంచీకరణ', 'నయా ఉదారవాదం' అన్న పేర్లతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ మార్పుల వల్ల రైతులు, గిరిజనులు, పేదవారు, భూమి లేనివారు తీవ్ర ప్రభావితమయ్యారు.

→ 1971లో అమెరికా చేసిన అణు పరీక్షకు వ్యతిరేకంగా గ్రీన్ పీస్ ఉద్యమం ఆవిర్భవించింది.

→ వాతావరణ కాలుష్యం వల్ల ఓజోను పొర దెబ్బతిని భూమి వేడెక్కుతుంది. దీని మూలంగా ధృవాల వద్ద ఉన్న మంచు టోపీలు కరిగి ప్రపంచంలోని సముద్రాలలో నీటి మట్టాలు పెరుగుతాయి. తద్వారా తీరప్రాంతాలు ముంపుకు గురికావచ్చు.

→ 1984లో భోపాల్ గ్యాస్ దుర్ఘటన బాధితులకు ఇప్పటికీ సరైన నష్టపరిహారం లభించలేదు. బాధితులు ఇంకా ఉద్యమం చేస్తూనే ఉన్నారు.

→ 'నర్మదా బచావో' ఉద్యమ నాయకులు ఆనకట్టల నిర్మాణాన్నే వ్యతిరేకిస్తున్నారు.

→ ఆనకట్టల నిర్మాణంలో నిర్వాసితులైన ప్రజలకు సరైన పునరావాసం కల్పించబడలేదు. ఆ ప్రజలను ఎవరూ పట్టించుకోలేదు. ఈ కారణంగానే అనేక పర్యావరణ ఉద్యమాలు ఆవిర్భవించాయి.

→ 1980లో సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ స్థాపించబడింది.

→ మానవ హక్కులు, సామాజిక న్యాయం కొరకు మహిళలు ఉద్యమాలు చేశారు.

→ ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామ మహిళలు సారాను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేసి 1993లో సారాపై నిషేధాన్ని విధించుటకు కారణమైనారు.

→ మణిపూర్ మహిళలు మానవ హక్కుల కొరకు చేస్తున్న 'మైరా పై బీ' ఉద్యమం ఇంకా కొనసాగుతూనే ఉంది.

→ పౌరహక్కులు : దీర్ఘకాలంగా సమాన హక్కులకు నోచనివాళ్లు తమ హక్కులు కోరుటనే పౌరహక్కులు అంటారు.
ఉదా : ఓటు హక్కు, అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమం, నల్లజాతి వారు వివక్షతతో కూడిన చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించటం.

→ సహాయనిరాకరణ : అమెరికాలోని పౌరహక్కుల పోరాటం 1960 లలో తీవ్రదశకు చేరుకుంది. పెద్ద ఎత్తున ప్రదర్శనలు, ఊరేగింపులతో పాటు సహాయనిరాకరణ అనగా వివక్షతతో కూడిన చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించటం. వివక్షతతో కూడిన సేవలు అంటే శ్వేతజాతి, నల్లజాతి వాళ్లకి వేరువేరుగా సీట్లు ఉన్న బస్సులను బహిష్కరించటం.

→ ప్రజలను వేరు చెయ్యటం : ప్రజలను వేరుచెయ్యటం అంటే పాఠశాలల్లో, బస్సులలో బహిరంగ ప్రదేశాలలో, ఉద్యోగాలలో, గృహ వసతిలో, ఓటు హక్కులో సైతం వివక్షత చూపటం.
ఉదా : అమెరికాలో నల్లజాతి వారిని శ్వేతజాతి వారి నుండి వేరుచేసి చూసారు.

→ అస్థిర పరచటం : కాలుష్య పరిశ్రమలను స్థాపించుట మూలంగా, గనుల త్రవ్వకం మూలంగా ఆనకట్టలను నిర్మించడం మూలంగా ఆ ప్రాంతాలలో ఉన్న ప్రజలు, జంతువులు, అడవులు అన్ని కూడా అస్థిరపరచబడుతున్నాయి. ప్రజలు నిర్వాసితులవుతున్నారు.

→ యుద్ధ వ్యతిరేకత : అమెరికా, వియత్నాంతో చేసిన యుద్ధంలో 8 లక్షల సైనికులు, 30,00,000 పౌరులు చనిపోయారు. అమెరికాకు ఎటువంటి నష్టం జరుగలేదు. అమెరికాకు ఏ మాత్రం ప్రమాదకరం కానీ

అమాయకమైన ప్రజలపై బాంబులు వెయ్యడం అటు సైనికులకు, ఇటు సైనికుల తల్లిదండ్రులకు అయిష్టంగా ఉంటూ, వారిలో యుద్ధ వ్యతిరేకత ఏర్పడింది. అమెరికా అంతా యుద్ధ వ్యతిరేక నిరసనలు ఉప్పొంగాయి.

→ సైన్యంలో చేరే వయస్సు : అమెరికాలో దృఢకాయులైన అందరూ తప్పనిసరిగా కొంతకాలం పాటు సైన్యంలో పనిచెయ్యాలనే చట్టం ఉంది. అయితే అమెరికా వియత్నాంతో యుద్ధం కొనసాగిస్తున్నంత వరకు “సైన్యంలో చేరే వయసున్న యువకులమైన మేము” సైన్యములో చేరం అని సైన్యంలో చేరే వయసున్న వారు తిరస్కరించినారు.

→ సాయుధీకరణ : వియత్నాం యుద్ధం ముగిసిన తరువాత మరిన్ని దేశాలు అణ్వాయుధాల నిల్వలలో ఒకదానితో ఒకటి పోటీ పడటంతో ఆయుధ పోటీ పెరిగింది.

→ పునరావాసం : ఆనకట్టలు కట్టే పథకాల వల్ల నిర్వాసితులయ్యే ప్రజలకు సరైన పునరావాసం కల్పించాలని కోరసాగారు.

→ నష్టపరిహారం : ఆనకట్టలు కట్టే పథకాలలో నిర్వాసితులయ్యే ప్రజలు కేవలం భూములున్న వాళ్లకే కాకుండా, అక్కడ ఉంటున్న వాళ్లందరికీ న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరసాగారు.

→ సారా వ్యతిరేకత : ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామంలోని మహిళలు, వారి భర్తలు సారా తాగి సొమ్మంతా ఖర్చు చేస్తున్నారని సారాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని తీసుకువచ్చారు. సారా వేలం పాటలను ఆపించారు. సారాని నిషేధించేలా చేసారు.

→ ప్రజాస్వా మిక : ప్రపంచంలోని చాలా దేశాలు ప్రజాస్వామ్య దేశాలే. సామాజిక ఉద్యమాలు సాధారణంగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉండి ఒక ఆశయం కోసం కలిసి పనిచేస్తాయి. తరచు ఈ సామాజిక ఉద్యమాల కార్యక్రమాలను భూస్వామ్య, ప్రజాస్వామిక పద్ధతుల్లో రూపొందిస్తారు.

భాగస్వామ్యం : సామాజిక ఉద్యమాలనేవి ఒక ప్రత్యేక ఆశయం కోసం ఆవిర్భవిస్తాయి. అయితే ఈ సామాజిక ఉద్యమాలలో సామాన్య ప్రజల సహకారం, భాగస్వామ్యం లేనిదే ఉద్యమాలు విజయం సాధించలేవు.

## Chapter 22 – పౌరులు, ప్రభుత్వాలు

→ సమాచార హక్కు చట్టం, 2005 లో ప్రభుత్వం ఆమోదించింది.

→ అయితే ఈ సమాచార హక్కు ప్రయోజనకారిగా ఉండాలంటే ఇందులో ప్రభుత్వ శాఖలు, హక్కులు సక్రమంగా పనిచేయాలి.

→ ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయి.

→ ఇంతకుముందు ప్రభుత్వ శాఖలు, వాటి సిబ్బంది జవాబుదారీతనం ప్రధానంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పరిమితమై ఉండేది.

→ ప్రతి ప్రభుత్వశాఖ కొన్ని నియమ, నిబంధనల ఆధారంగా పనిచేస్తుంది.

→ ప్రతి ప్రభుత్వశాఖ కొన్ని రికార్డులను నిర్వహించాలి. తీసుకున్న నిర్ణయాల వివరణ ఉండాలి. వీటి మూలంగా అనేక రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, ఈ – మెయిల్స్, సర్క్యులర్లు, ఆదేశాలు, లాగ్ పుస్తకాలవంటివి తయారుచేయవలసి వస్తుంది.

→ సమాచార హక్కు చట్టం వల్ల ఇప్పుడు ప్రతి ప్రభుత్వశాఖ రికార్డులను నిర్వహించి, వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉంచాలి.

→ ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక పౌర సమాచార, ఒక అప్పిలేట్ అధికారి ఉంటారు.

→ ఆయా శాఖల పనిలో చట్టాలను ఉల్లంఘిస్తే చర్య తీసుకునే బాధ్యత సమాచార అధికారులకు ఉండదు. న్యాయస్థానాలకు ఉంటుంది.

→ ఈ సమాచార హక్కు చట్టం కొన్ని అంశాలను గోప్యంగా ఉంచుతుంది. ఉదా : దేశ సార్వభౌమత్వం, సైనిక దళాలు, భద్రతా సంస్థలు.

→ సమాచారం కొరకు చేతితో రాసిన ఉత్తరం కాని, ఎలక్ట్రానిక్ మెయిల్ రూపంలో కాని అడగవచ్చు.

→ సమాచారం కొరకు నామమాత్ర రుసుం 5-10 రూపాయల వరకు చెల్లించాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉంటే ఈ రుసుము చెల్లించనవసరం లేదు.

→ ప్రజలకు ఉచిత న్యాయ సేవలను అందించుటకు న్యాయసేవల ప్రాధికార చట్టం, 2002 ప్రకారం న్యాయ పీఠాలను ఏర్పాటు చేశారు.

→ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా వెంటనే పరిష్కరించుకోవటానికి లోక్అదాలత్ మదులను ఏర్పాటు చేశారు.

→ న్యాయ సేవల ప్రాధికార సంస్థ, దేశంలోని బలహీన వర్గాలకు, స్త్రీలు, పిల్లలు మరియు అన్ని రకాల నష్టాలకు గురి అయిన వారికి ఉచిత న్యాయ సేవలను అందిస్తుంది.

→ లోక్ అదాలత్, సివిల్, క్రిమినల్, గృహహింస, భరణాలు వంటి అనేక కేసులను పరిష్కరిస్తుంది.

→ సమాచారం : ప్రతి వ్యక్తికి, ప్రభుత్వ సంస్థల నుండి ఏ విషయం గురించైనా సమాచారం సేకరించుకొనే అధికారం ఉంటుంది. సమాచార హక్కు చట్టంను 2005 లో కేంద్రప్రభుత్వం ఆమోదించింది.

→ అప్పిలేట్ అధికారి : ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక అప్పిలేట్ అధికారి ఉంటారు. ఈయన రాష్ట్ర పౌర సమాచార కార్యాలయానికి జవాబుదారీగా ఉంటారు.

→ రికార్డు ప్రభుత్వ అధికారి : సమాచార హక్కు చట్టం వల్ల ఇప్పుడు ప్రతి ప్రభుత్వశాఖ రికార్డులను నిర్వహించి, వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉంచాలి. కావున ఈ రికార్డులను నిర్వహించడానికి ఒక ప్రభుత్వ అధికారి ఉంటాడు.

→ పారదర్శకత : పౌరులు అడగకుండానే ప్రతి శాఖ తమకు సంబంధించిన కొన్ని వివరాలను స్వచ్ఛందంగా ప్రజలకు బహిర్గతం చెయ్యాలి. దీనివల్ల ఆ శాఖ పని పారదర్శకత ఏర్పడి అవినీతిని అరికడుతుంది.

→ న్యాయసేవ : ప్రజలకు అనగా బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించటమే న్యాయసేవ. న్యాయ సేవల ప్రాధికార చట్టం 2002 ప్రకారం 'న్యాయ సేవా పీఠాలను ఏర్పాటు చేశారు.

→ లోక్ అదాలత్ : కోర్టులలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా వెంటనే పరిష్కరించుట కొరకు ఈ లోక్ ఆదాలను ఏర్పాటుచేశారు. 'న్యాయ సేవల పీఠాల చట్టం 19879 1994 లోనూ, 2002 లోనూ సవరించి, దాని ప్రకారం లోక్ అదాలతను ఏర్పాటుచేశారు.

→ గృహ హింస : మహిళలకి గృహ హింసకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ చేపట్టి త్వరితంగా పరిష్కరిస్తుంది. ఎటువంటి రుసుమును లోక్ అదాలత్ తీసుకోదు.

→ సివిల్ కేసులు : అన్ని రకాల ఆస్తి పాస్తులకు సంబంధించిన సివిల్ కేసులను లోక్ ఆదాలత్ పరిష్కరిస్తుంది. ఈ కేసులకు కూడా లోక్ అదాలత్ ఎటువంటి రుసుము తీసుకోకుండానే పరిష్కరిస్తుంది.

→ బాల నేరస్తుల గృహం : బాల నేరస్తుల న్యాయచట్టం, 1986లోని సెక్షన్ 2, క్లాజు (జె) ప్రకారం బాలనేరస్తుల గృహం వంటి కేసులకు సంబంధించిన న్యాయసేవల సంస్థ ద్వారా ఉచిత న్యాయసేవలను అందిస్తుంది.

→ ప్రభుత్వ అధికారి : ప్రతి ప్రభుత్వశాఖలో ఒక ప్రభుత్వాధికారి సమాచారాన్ని అందించడానికి ఉంటాడు. అతనినే పౌర సమాచార అధికారి అంటాము.